విడిప్రతిక ౧ అణా

గోలకొండపత్రిక

౧౦౩౨౫౦

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬ | ఏప్రిలు 2 వ తేది 1936 గురువారము | అర్ధ సం॥ చందా రూ౩

తూపుబజారు, హైదరాబాదు - దక్కన్.

సంపుటము ౧౦ | [illegible] | సంచిక ౨౮

సర్వసేనాని సమ్మతించిన సైనిక కళాశాల

ఖాస్సా క్షాత్ర విద్యాలయ విధానము

[అనువాదకులు : [illegible]]

[illegible]

సర్వ సేనాని సమ్మతించిన సైనిక కళాశాల

[illegible]

యుక్తివాదు

[illegible]

రెండవ వ్యాసము

[illegible]

గ్రామ సమాచారములు

గ్రామస్థులవివాదము తెర్పుటలో ఖమ్మంతహసిల్దారు గారినేర్పు

(విలేఖరి)

[illegible]

భద్రాద్రిదల శ్రీరామనవమి ఏర్పాట్లు

(స్వంత విలేఖరి)

[illegible]

ఉగాదికానుక

[illegible]

రాయప్రోలు

ఆంధ్రావేశము

గరిమెళ్ల సత్యనారాయణగారు

[illegible]

అనుపల్లవి

[illegible]

[illegible]

బాబేహుకూమతువారు ఆమోదించిన దర్శ్యవహారము

[illegible]

శాస్త్రిగారు:— సోమయాజులుగారు, మాకారా? సబ్బు, బొట్టాలలోకూడా బహు మానాలు పంపుచున్నారు.

సోమ:— యేం సబ్బు యేది చూడని.

శాస్త్రి:— యిదిగో

సోమ:— యిదా, యింకేం, జగమెరిగిన బ్రాహ్మణుడికి జంధెమెందుకన్నట్లు, యీ దౌలతు సబ్బును, దాని ఫలితాన్ని యెరుగని వారెవ్వరు?

శాస్త్రి:— అయితే, మీరెవరు వాడు తీరు చూచేరా

సోమ:— నేనెవరకాలమునుండి దాని వాడుతూ ఉన్నాను.

శాస్త్రి:— అయితే, మీకేమైనా బహుమతి వచ్చిందా!

సోమ:— నాకు మూడుసార్లు పదిపది రూపాయిలనోట్లు, రెండుసార్లు నాలుగు రూపాయిల నోట్లువచ్చాయి.

శాస్త్రి:— అయితే, పొట్లము చించేటప్పుడు జాగ్రత్తగా చించాలి.

సోమ:— నిజమేనండి లేకపోతే, ప్రజలు నోటు పాడైపోతుంది

మాకు అనేకులు ఏజంట్లు కావలయును.

దౌలత్ సబ్బు ఫ్యాక్టరి.

దార్ ఉలబజారు, సికిందరాబాద్.

గ్రామఫోను రికార్డుల భవనము

GRAMOPHONE SHOWROOM
JAMBAGH
B. G. CHITTI

అన్నిరకముల తెలుగుగ్రామఫోను రికార్డులు మావద్ద దొరకును. స్త్రీలువచ్చి కొనుటకు ప్రతేకముగు ఏర్పాటుగలదు.

బి. జి. చిట్టి

జాంబాగు హైదరాబాదు దక్కన్

మ. ఘ. వ. నిజాంస్టేటు రైల్వే

ప్రకటన

1936 ఈస్టరు శెలవులకు ప్రత్యేక తగ్గింపు సీజను టిక్కెట్లు.

1355 మైళ్ళు యన్. యస్. రైల్వేపై ఎంతేయును మీరు యిష్టమొచ్చిన ప్రయాణము చేయుడు

మొదటి తరగతి.	రెండవ తరగతి.	మూడవ తరగతి.
రూ. 40.	రూ. 20.	రూ. 5.

1936 ఏప్రిలు 2 వ తేదినుంచి 13 వ తేదివరకు యివ్వబడును.

ఇచ్చిన తేదినుంచి 15 రోజులవరకు చెల్లును.

ప్రయాణీకులు వారి యిష్టమువచ్చినన్ని తడవలు ప్రయాణము చేయవచ్చును.

టిక్కెట్లు యితరులకు మార్చబడవు.

ఇదిగాక

సాధారణమైన ఈస్టరు శెలవుల తగ్గింపు రిటర్ను టిక్కెట్లు లోకల్ బుక్కింగులోను, త్రూ. బుక్కింగులోను యివ్వబడును.

1936 ఏప్రిలు 2 వ తేది నుంచి 13 వ తేది వరకు యివ్వబడును.

1936 ఏప్రిలు 27 వ తేది వరకు తిరుగు ప్రయాణము పూర్తికావలెను.

స్థానికవార్తలు

సిరిసిల్లరైతులవిజ్ఞప్తి విచారణలోనున్నది

[illegible]

మన్నవప్రధాన న్యాయమూర్తి [illegible]

[illegible]

[illegible]

విద్యార్థుల [illegible]

[illegible]

శ్రీ [illegible] వర్ధంత్యుత్సవము

[illegible]

ఆంధ్ర యువతీమండలి - ఉగాది సభా [illegible]

[illegible] (Hyderabad Women's Association) [illegible]

నిస్తంత్రి కార్యాలయము; గ్రామాభివృద్ధి

[illegible]

శాసనసభకు పక్షప్రతినిధులలో శ్రీయుత కొండా వేంకట రంగారెడ్డిగారు

[illegible]

ఐదవ ప్రపంచవిద్యా మహాసభకు ఉస్మానియాపక్ష ప్రతినిధి


[illegible]

విలింగ్డనుగారి చిత్రపటమునకై హి. ఘ. వ. నిజాంగారి విరాళము

[illegible]

పాఠశాలా దినోత్సవము

[illegible]



గోలకొండపత్రిక

ధాతు నామ సం॥ చైత్ర శు॥ ౧౧

గురువారము

మన ఉర్దూవిధానము

౧

మనప్రభుత్వముయొక్క ఆర్థికశాఖా మంత్రియగు రైట్ ఆనరబిల్ నవాబ్ సర్ అక్బర్ హైదర్ నవాజ్ జంగుగారు, కొన్నిరోజుల క్రిందట ఢిల్లీకిపోయియుండి, అక్కడి బ్రాడ్‌కాస్టింగు స్టేషనునుండి మ. ఘ. వ. నిజాంప్రభువుగారి పంచవింశతి వర్షపరిపాలనా విశేషములను వర్ణించుచు, మొదటవిద్యాభివృద్ధినిగూర్చి ఉపన్యసించియుండిరి. కాని వారీసారి ఒసగిన ఉపన్యాసమునకును, ఇదివరకు అప్పుడప్పుడువిద్యావిషయమును గూర్చిఒసగియుండినఉపన్యాసములకును చాలభేదముకలదు. పూర్వపుఉపన్యాసములలో ఉస్మానియావిద్యా విధానమును మెచ్చుకొనుచు, మాతృభాషలో విద్య నేర్పుపద్ధతి ఈవిధానమందలి ప్రశంసనీయమైన లక్షణమనిచెప్పి, ఈరాష్ట్రములో ఎంతమందికి ఏభాషలు మాతృభాషలు అనువిషయమును విశదముచేయక వదలిపెట్టుచుండెడివారు. అందువలన మనరాష్ట్రపరిస్థితులు తెలియనివారికి నవాబుగారి వచనములవల్ల మనరాష్ట్రములో అందరికిని ఉర్దూమాతృభాషయను అపోహకలుగుచుండెడిది. నవాబుగారు ఈసారి "మన రాష్ట్రజనసంఖ్య దాదాపు ౧౪౫ లక్షలు అందు దాదాపు౬౯ లక్షలమందికి తెలుగుమాతృభాష, ౩౭ లక్షలమందికి మహారాష్ట్రముమాతృభాష, ౧౬ లక్షలమందికిఉర్దూమాతృభాష" అనివిశదముగచెప్పి ఆ అపోహను తొలగించినందుకు మహరాష్ట్రీయు లందరును వారియెడ చాలకృతజ్ఞులై యుండగలరు.

నవాబ్ సర్ అక్బర్‌గారు ఈఉపన్యాసమున ఉర్దూను విశేషణరహితమైన (Unqualified) "మాతృభాష" గా పేర్కొనక ను "రాష్ట్రపుఒకభాష" గా పేర్కొనియుండిరి. ఈపద్ధతిమంచిది. కాని, మరల రెండువారములక్రింద. మన బ్రాడ్ కాస్టింగు స్టేషనునుండి నవాబ్ హైదర్ యార్ జంగ్ బహదర్ గారుఉస్మానియావిద్యాపీఠమునుగురించి ఉపన్యసించుచు, ఈపీఠము "మాతృభాష" ద్వారా విద్యనేర్పుపద్ధతినవలంబించి ఇతరరాష్ట్రీయులకుమార్గదర్శకమైనదనిరి. మనఉర్దూవిద్యావిధానమును మనరాష్ట్రమునకు "మాతృభాషద్వారా విద్యనేర్పువిధానము" అనితలచుట భారతదేశమునకు ఇంగ్లీషు "మాతృభాష" యనితలచుట ఎంతపొరపాటో అంతపొరపాటు అనినర్ అక్బర్ గారి ఢిల్లీ బ్రాడ్‌కాస్ట్ ఉపన్యాసమునకు పూర్వమే పయనీరుపత్రిక స్పష్టముచేసియున్నది. కాబట్టి ఎప్పుడేగాని మన మీఉర్దూవిధానమునుగూర్చి చెప్పవలసివచ్చినప్పుడు మాతృభాషావిధానమని మెచ్చుకొనుటకంటె, "ఈరాష్ట్రములో విభాషలలో నొకటిగానున్న భాషద్వారా విద్యనేర్పువిధానము" అనిచెప్పుటయే సత్యమగును. అదుగు, ఈ "రాష్ట్రమందలి పదవవంతు జనముయొక్క మాతృభాషయగు భాషద్వారా విద్యనేర్పువిధానము" అనివర్ణించుట సత్యమును సంపూర్ణముగ చెప్పుటయగును.

సాధువుకుభిక్ష—గడియారమునాయము

నూర్ఖాన్‌బజారులో నొకసాధువు ఒక గృహస్థుని యింటికి ప్రతిదినమువచ్చి దర్శనమిచ్చుచుండెనట! గృహస్థునకు భక్తివిశ్వాసములు హెచ్చినందున ఇటీవల నొకనాడు ఆయనకు భిక్ష చేసెను. గృహస్థుడు ఆసమయమున ఇంటిలోపలికి బోయినందున, సాధువు ఒంటరిగానున్న సమయమున అచ్చట కానవచ్చిన ౭౦ గారపు గడియారము మాయమైపోయినది! సాధువుజాడ కనుపడుటలేదు! గృహస్థుడు, పోలీసు, ఇద్దరను వెదకుచున్నారు!

శ్రీయువరాజుగారి ప్రయాణము

వీరు ఎండకాలము గడపుటకై బెంగుళూరు వెళ్లెదరని తెలిసియుండెను. కాని శ్రీవారి శరీరాస్వస్థతవలన ప్రయాణము ఆగిపోయినదని తెలియవచ్చినది.

మక్కా—యాత్రిసిల్మ

మక్కా—మదీనాలకు వెళ్లిన మహమ్మదీయ యాత్రికుల రాకపోకలనుగురించిన ఫిల్ము ఇటీవల అజంపూరాలో ప్రకటింపబడినది. జనులుగుంపులుగుంపులుగా వచ్చిచూచి ఆనందించిరి.

రేడియోలో రోజుఖురాను పఠనము

మన ప్రభుత్వమువారు నడపుచున్న ఈకార్యాలయమున ప్రతిదినము ఖురానుపఠనము రెండుమారులు జరుగుచున్నది!

మౌల్వీసయ్యదు హాషిమీసా॥గారికి హోంసెక్రిటరీలో ఉద్యోగము

దారుత్తర్జుమాలో సభ్యుడుగానుండిన వీరు హోంసెక్రటరి కార్యాలయములో మదద్గారుగా నియోగింపబడినారు. వీరు ఉర్దూభాషలో చరిత్రలువ్రాసి ఖ్యాతిగడించినారు. ముందీమ పేశయుని పనిని నిర్వహించువారెవరగుదురో ఇంకను తెలియదు.

రాకపోకలు

కరోడ్గిరి నాజము ఫా॥దౌరామండియు, ప్రకటనశాఖ నాజముసా॥ ఢిల్లీమండియు తిరిగివచ్చినారు.

రాజకీయ శాఖామంత్రిగారు ఫ్రొత్తగా నిర్ద్ధమైన స్వంతగృహములోనికి వెళ్లియున్నారు.

అటావా ఒడంబడికకు అసెంబ్లీ తిలార్పణ

గతగురువారము, శుక్రవారము అసెంబ్లీలో అటావా ఒడంబడికపైచర్చ మహావిజృంభణగా జరిగింది. ప్రభుత్వపక్షాన జాఫరుల్లాఖాన్ గారు ఆఒడంబడిక ఫలితము పరిశీలించుటకై ఒక కమిటీని స్థాపించవలెనని కొందరిపేర్లసూచించినారు. అందులో ప్రభుత్వ సభ్యులపేర్లను, యూరపీయ సభ్యులపేర్లను ఎక్కువ. కాంగ్రెసుసభ్యులపేర్లు లేనేలేవు. ఏలననగా కాంగ్రెసువారుగాని, నేషనలిస్టు పక్షమువారుగాని జిన్నాగారిపక్షమువారుగాని అటావా ఒడంబడికవల్ల భారతదేశమునకు లాభముకంటె నష్టమే ఎక్కువ సంభవించెనని స్పష్టముగ తెలియుచుండ, యింకను ఆఒడంబడికయొక్క ఫలితములను విమర్శించుట వెఱ్ఱితనమనితలచి చేర నిరాకరించిరట. ఈ ఒడంబడిక విషయంలో కాంగ్రెసు సభ్యులుచేరకముందు, ప్రభుత్వము ఎట్లుచెప్పినట్లువిను సభ్యులు ఉండిన కాలములో నైనచో ప్రభుత్వమువారు అటావా ఒడంబడిక దేశమునకు మహోపకారముచేసిన తీర్మానమునే తెచ్చియుందురు. కాని ఇపుడు ప్రతికూలపక్షములో కాంగ్రెసుపక్షము, ఇండిపెండెంటుపక్షము. నేషనలిస్టుపక్షము ఒకటియగుట చూచి అట్టితీర్మానమునకు గెలిచేఅదృష్టం లేదనే, ఏదో కొంతకాలమైనా కమిటీ సాగుతో ఒడంబడికజీవితమును హెచ్చించజూచిరి. కాని ప్రతికూలపక్షమువారు అంత తేరకుపడి ఉన్నారా!

మూడురోజుల దీర్ఘచర్చలో ప్రభుత్వపక్షమున ఉపన్యాసకులందరును అటావా ఒడంబడికవల్ల కలిగిన లాభములనుగురించి చెప్పుటకు అంకెలనుచూపిరి. కాని ప్రభుత్వపక్షవాదులు అటావా ఒడంబడికవల్ల బ్రిటను చేసిన సౌకర్యాలవల్ల ఇండియాకుకలిగిన లాభములకంటె బ్రిటనుయెడ దాక్షిణ్యముచూపి తక్కిన బ్రిటిషు సామ్రాజ్య బహిర్దేశములకు ఎక్కువసుంకములు వేయుటవల్ల కలిగినకష్టమే ఎక్కువఅను మాట చెప్పక సామ్రాజ్యమునకంతయు ఒడంబడికలాభము కలిగించినదనికాని ఇండియాగతి ఏమిఅనునది జారవిడిచిరి. ప్రతికూలవాదులు ఈలోటుమీదనే దెబ్బలు వేసిరి. ఇంతకు బ్రిటనుతోటియు, సామ్రాజ్యాంతర్గత దేశములతోటియు ఇండియా వ్యాపారము మొత్తము ఇండియా వ్యాపారములో నూటికి ౩౦ శాతేగదాయని ప్రభుత్వవాదపు బుడగను పగులగొట్టిరి. సోమవారమునాడు ఓట్లుసమయము. ప్రభుత్వమువారు తమకు తోడ్పడు నామినేటెడు సభ్యులందరిని పిలిపించిరి. ఉభయపక్షములును గెలుచుటకు సర్వయత్నములను చేసిరి తుదకు ప్రతికూలపక్షమువారు అటావా ఒడంబడికను రద్దుచేసి, అన్నిదేశములతోను ఇండియాకు లాభకరమగునట్లు వర్తకపు ఒడంబడికలను నేర్పకొనుటకై యత్నించవలెనని ప్రభుత్వమునకు శిఫారసు చేయు జిన్నాగారి ప్రతిపాదన ౬౦కి ఓట్లకెదిర్చి ౬౪ ఓట్లతో గెలిచెను.

జనసమ్మర్దముగల వాడలో భూమి వేలమువేయబడును

కాల్క—"పే"లోని ౧—౨౪ నంబరుగల ఆవరణములోనున్న ఒకప్లాటుగురువారం ప్రొద్దున ౯గంటలకుఅతేప్రదేశమున వేలము వేయబడును. ఇది బాగేఆమ్మా రోడ్డుకైని డాక్టరు నవాబు హాజీల్ జంగు బహదరుగారి ఇంటిముందున్నది. చుట్టుముట్టు ప్రదేశపు విలువ చెప్పుటకక్కులులేదు. చుట్టు పెద్దకచేరీలు పాఠశాలలుండుట బాగేఆమ్మా, ఫతేమైదానము దగ్గరగా నుండుట ఈప్రదేశపువిలువను హెచ్చించుచున్నది.

ఇట్లు
అబ్దుల్ అజీజ్‌ఖాన్ అక్షనర్
ఆబిద్‌రోడు గ్రామఫమ్కులమువడు
నంబరు [౬—౧౨]

యుద్ధమునకు యత్నములు

జర్మనీ దోషిఅని లోకార్నో ఒడంబడిక సంతకదారులును, జాతిసమితి కౌన్సిలువారును లండనులో తీర్మానించినారు. కాని దోషిపై చర్యగైకొందురా అను విషయంలో ఫ్రాన్సుకున్న దే తొందర బ్రిటిషువారికి కనపడుటలేదు. ఫ్రాన్సుపక్కనే జర్మనీఉంది కొబట్టి ఫ్రాన్సుకు భయం ఎక్కువగానుండటం సకారణమే. కాని జర్మనీ ఫ్రాన్సుమీదికి దూకితే అక్కడినుండి బ్రిటనుమీదికి దూకకమానదు. ఈభయం బ్రిటనుకుకూడ గలదు. అయితే బ్రిటిషువారు సాధ్యమైనంతవరకు యుద్ధఘోరమునుండి తప్పించుకొనవలెననియే చూచుచున్నారు. జర్మనీకి ఎన్నోసంధిసూచనలుచేసినారు, ఫ్రాన్సును సంతోషపెట్టవలసినదని.జర్మనీ ఏషరతుకులొంగనన్నది, కాని యుద్ధముకూడ చేయనన్నది. మరి, యీస్థితిలో పరిస్థితుల సవరించుటకు మార్గమేమి?

జర్మనీ ముందుగాయుద్ధానికి దిగేటట్లులేదు. ఎవరైనా ముందుదిగితే తాను వారలపై దోషం పెట్టవలెనని జర్మనీ ఊహగాఉంది. బ్రిటను, ఫ్రాన్సుకూడా అట్టిసాకులకోసమే చూచుచున్నవి. ఈలోగా అంతటనుయుద్ధమువస్తే సిద్ధంగానుండేందుకు ప్రయత్నాలు జరుగుచున్నాయి. జర్మనీవారలుఎక్కడఉన్నా వారలనందరిని బలాత్కారంగాయుద్ధానికి ఆహుతి చేసేదానికి సిద్ధంగా ఉండవాలసింనని ప్రపంచమంతట జర్మనిఅధికారులకు హెచ్చరికలుపోయినాయి. బ్రిటిషుప్రభుత్వము వారుకూడా ఇదివరలో ఐరోపా మహాసంగ్రామంలో యుద్ధముచేసిన సిపాయీలు మున్నగువారందరును సిద్ధంగాయుండునట్లు చూడవలసినదని యిండియాప్రభుత్వానికి తెలిపినారు. ఇండియాప్రభుత్వమునుండి మన హయిద్రాబాదు ప్రభుత్వానికికూడా అట్టిహెచ్చరిక వచ్చినట్లు వదంతి. స్విడ్జర్లెండు, స్వీడను, బెల్జియంకూడా సేనాబలమును వృద్ధిచేయుచున్నవి.

ఇట్లుండ తాత్కాలికముగా జర్మనీతో బ్రిటిషు వారి సంధియత్నాలు ఆగినాయి. జర్మనీలో ఈవారంలో ఎన్నికలు జరిగి, హిట్లరుపక్షానికి నూటికి ౯౯ ఓట్లు వచ్చినాయి.ఇది హిట్లరు రైనులెండుపై పట్టువదలడనిరే సూచించుచున్నవి.

శ్రీరామ నవరాత్రములు

గౌలిగూడెములోని శ్రీరామ భక్త సమాజము వారు మొన్నటి శ్రీరామనవమినుండి శ్రీరామోత్సవములు జరుపుచున్నారు. ప్రతిరోజును భజన, హరికథల ఏర్పాట్లు కార్యక్రమమునందుగలవు. శ్రీమాన్ వేలూరువసింహాచార్యులవారు హరికథకులు. శుక్రవారము చైత్రశు, ద్వాదశి ౯గం॥లనుండి భజన, శనివారము ఆదేవేళ బభ్రువాహన చరిత్రహరికథ, ఆదివారము భజన, సోమవారముఆదేవేళ చంద్రహాసచరిత్ర హరికథ. మంగళవారము ఆదేవేళ భజన, బుధవారము కుశలవకళ్యాణము, శ్రీరామపట్టాభిషేకము జరుగును. చైత్ర ౭॥ ౩ గురువారము ౧—౨ గం టలనుంచి బీదలకన్నదానము, రాత్రి ఊరేగింపు సేవ ఏర్పాటుచేయబడినది.

జాలీనోట్లు

కల్పితములైన కరెన్సీనోట్లు అచ్చటచ్చట వెడలుచున్నవనియు, గుల్బర్గాలో పోలీసులు అనుమానించిరి. ౧౦ నోటు జాలీది బయటపడినందున అది. జపులుఅయినదనియు తెలియుచున్నది.

కరోడ్గిరి ఉద్యోగులతగ్గింపు

కరోడ్గిరి నాజము కార్యాలయమున ౧౨ఉద్యోగులు తగ్గింపబడినారు.

ఆంధ్ర సంవర్ధనీ గ్రంధాలయము

ఉగాది సమ్మేళనము

సికింద్రాబాదులో ఆంధ్ర సంవర్ధనీ గ్రంధాలయమువారు గత మంగళవారమునాడు నైజాం కాలేజి ప్రొఫెసరగు కురగంటి సీతారామయ్యగారి అధ్యక్షతన ఉగాది సమ్మేళనము జరిపిరి. ఉదయము ౯ గంటలకు రాయప్రోలు సుబ్బారావుగారు ఉగాదిరహస్యతత్త్వమును బోధించిరి. మధ్యాహ్నము ఒకిరంగసభ జరిగెను. "ప్రబంధకవులు" అను విషయమునుగురించి అధ్యక్షులవారు ఉపన్యసించిరి. పంచాంగము వేంకటాచార్యులవారు ధాతృ సంవత్సర ఫలితమును చదివి వినిపించిరి. సన్నిధానం సూర్యనారాయణశాస్త్రిగారును, బిదురు వెంకటశేషయ్యగారును, రాయప్రోలు సుబ్బారావుగారును తమచే రచించబడిన తెలుగు పద్యములను చదివి వినిపించిరి. గ్రంథాలయమువారేర్పాటు చేసిన పోటీలలో గెలిచినవారలకు అధ్యక్షుడు బహుమతులను పంచిపెట్టిరి. తర్వాత గ్రంథాలయ కార్యదర్శియగు అవధానం దత్తాత్రేయశర్మగారు అతిథులకు కృతజ్ఞతాభివందనముల నర్పించిరి.

శ్రీ నగరాల, అహింసా ప్రచారకసంఘం

బెజవాడ ౧౧-౩-౧౯౩౯

నేను విజయవాడలో హైద్రాబాదు జీవరక్షామండలివారు, పుచ్చావారి సత్రములందు రాత్రి గం ౯ లకు జీవకారుణ్యసభను సమావేశపరచిరి. జీవరక్షాగీతములను పాడిరి. పశుబలి నిషేధమునుగురించి బోధించిరి. సినిమా ప్రదర్శనముగావించిరి. అంతట "అహింసా ప్రచారకసంఘము" అను పేరుతో నొకసంఘము స్థాపింపబడెను. శ్రీయుత గుజ్జారి రామయ్య పాత్రుడుగారు కార్యదర్శులుగా నెన్నుకొనబడిరి. కార్యనిర్వాహకులుగా కొందరు సభ్యులు చేరిరి.

ఉద్దేశ్యము

శుభాశుభ కార్యములలో జేయబడు హింసలను నిర్మూలించుట

ఈసంఘము బెజవాడ పట్టణములోనే పనిజేయగలదు. శ్రీ నగరాలయువకులు తమ నిరుపమోత్సాహమును వెల్లడించిరి.

ఢిల్లీఅశ్వప్రదర్శనములో నైసాయిగారి వల్ల బహుమానముపొందిన స్థానికుడు

౧౯౩౯ సం॥ ఈప్రదర్శనము ఇటీవల జరిగినది. అందరికంటె గొప్పబహుమానముపొందినవాడు మహమ్మదుఖదీర్ ఖాన్ అను బొల్లారము కాపురస్థుడగు సిపాయి. ఇతనికి మూడువేలరూపాయల విలువగల బంగారపుగిన్నె వైస్రాయిగారివలన బహుమానమియ్యబడినది. ఈయనకిట్టి బహుమానములు ఇదివరకెన్నో లభించినవట.

మ.ఘ.వ. రాణిగారిరాక

మ.ఘ.వ. మన ప్రభువుగారి ధర్మపత్నియగు శ్రీశ్రీ అల్యాహజ్రతా దక్కనురాణీగారు ౨౭ అర్దిబెహెస్తునాడు ఢిల్లీనుండి దయచేసిరి.

శ్రీ మొజ్జంజా రాకుమారుడు

శ్రీవారు ఢిల్లీలోని అల్వరురాజాగారి మందిరములో గనపదలి నిజాంపాలేసులోవచ్చి విడిదిచేసినారు. కాశ్మీరమువెళ్లువరకు ఇచ్చటనే యుందురట. ఏప్రిలు నెల నడిమిభాగమున కాశ్మీరము వెళ్లెదరట.

బాలికల ఉన్నత పాఠశాల

శ్రీరామ జయంత్యుత్సవము

(విలేఖరి)

హైదరాబాదు ౩౧-౩-౩౯ —

నేడు సాయంకాలము ౪ గంటలకు పాఠశాలా భవనమున శ్రీరామజయంత్యుత్సవము జరుపబడెను. శ్రీయుత పింగళి కోదండరామారెడ్డి దేశముఖుగారు అగ్రాసనాధిపత్యము వహించిరి.

రాజాబహద్దర్ వెంకటరామారెడ్డి,ఓ.బి.ఇ., రాజా రాజేశ్వరరావు (దోమకొండ సంస్థానాధీశులు) డాక్టర్ దామోదరనాయుడు, యం రామచంద్రరావు ప్రభాకర్ గార్లు మొదలగు పురప్రముఖులే గాక మరెందరో సోదర సోదరీమణులచే సభ క్రిక్కిరిసియుండెను. పాఠశాల సంస్కృత శిరోమణిగారి ప్రార్ధనతో సభ ప్రారంభింపబడెను. అనంతరము పుష్పమాలాలంకృతులు గావింపబడిరి. ఓమ్మట వేదవల్లియను బాలికచే భారతమాతృదృశ్యము చూపబడెను. ప్రేమలత యను విద్యార్థిని రామనామప్రభావమునుగూర్చి యాంగ్లమున నుపన్యసించెను. పిమ్మట బాలికలలో కొందరు తాము రచించిన వివిధ విషయములగూర్చిన పద్యముల జదివిరి. బి వణియను విద్యార్థిని చిత్రించిన ప్రకృతి దృశ్యము ప్రదర్శింపబడెను. శ్రీయుత బాచాగారు మత్స్య పనిమీద వ్రాసిన గ్రంథము సభికుల కెఱుకపరచబడెను. దానితోబాటు పాఠశాలలో నముద్రితముగానున్న గ్రంథముల నచ్చొత్తించుటకు శ్రీయుత కోదండరామారెడ్డిగారు వాగ్దానముజేసిరి. పిమ్మట భారతి, ఇందిర, లలిత, జయ యనుకన్యలు సభ్యులలో నిలడిగిన వివిధ విషయములలో ఆశుపద్యము లల్లి వ్రాసి మెప్పువడసిరి. తరువాత వివిధ వాద్యముల ప్రదర్శనము శ్రోతల నలరింపజేసెను. శ్రీయుత ప్రధానోపాధ్యాయులు రామాయణతత్త్వముగూర్చి యుపన్యసించిరి. పిమ్మట సాకేత పట్టాభిషేక నాటకము బాలికలచే ప్రదర్శింపబడెను. నాటకము చాల నాకర్షణీయముగ నుండెను. రామ పాత్రధరించిన లలిత, మంధరపాత్ర ధరించిన సుశీల, భరత పాత్రధారిణియగు సుగుణయను బాలికల నటనాకౌశలమునకు మెచ్చుకొని శ్రీయుత డాక్టర్ దామోదరనాయుడుగారు రజతపతకముల నీయ వాగ్దానముజేసిరి. అధ్యక్షులుపన్యసించుచు పాఠశాల సర్వవిధముల నభివృద్ధిని గనుచున్నదనియు, నేటి ప్రదర్శనములు తమ కెంతయుసంతసము జేకూర్చెననియు, తమ సీయ్యగాసనాధిపత్య మిచ్చినందులకు కృతజ్ఞులమనియు జెప్పిరి. పిమ్మట శ్రీయుతులు మా హనుమంతరావుగారుపన్యసించుచు పాఠశాలాపరిస్థితులం జెప్పి నల సంతోషము నీనాడు సభ్యులకందరకు హృదయవేద్యమైనదనియు, పై శ్రీరామనవమికి విశాలతరమైన దివ్య భవనమున నీ యుత్సవములు జరుపబడునట్లు దేవుడనుగ్రహింపవలెనని యెల్లరు ప్రార్థనలయుననియు జెప్పిరి. మంగళముతో సభ ముగియుటకుముందు పాఠశాలకు ప్రస్తుతము కేవలము ఆవశ్యకమైన "షైన్ రైటింగ్ మెషిన్" క్రొత్తది నొకదానిని దాన ప్రాముఖ్యకముగా నిచ్చునట్లు అధ్యక్షులు వాగ్దానము చేసిరి.

శ్రీ ప్రధానమంత్రిగారు

శ్రీవారు ఢిల్లీనుండి వచ్చుచు మార్గమధ్యమున ఆగ్రానగరమున అచ్చటి యమునానదిలో స్నానము చేయుటకై ఆగిరట. కాని జ్వరము వచ్చినందున నదిలో కాళ్లు, చేతులుమాత్రము కడుగుకొని హైదరాబాదుకు మరలివచ్చిరి.

ఆర్యసమాజ ౨౭వ వార్షికోత్సవము

ఇది ౧౧-౧౨-౧౩-౧౪ ఖుర్దాదు ౧౩౪౮ ఫసలిలో ప్రతిదినము సాయంత్రం ౬ గం॥నుండి దేవిదీక్ బాగు, సుల్తానుబజారు,లో జరుగును.

ఆర్ధికబిల్లుపైచర్చ, ప్రభుత్వ పరాజయము.

రాయిటర్ తంతివార్త

పరిస్థితులలో హఠాత్తు మార్పులు, సరిహద్దులో అల్లరి, సంస్కరణములను ప్రవేశపెట్టుట" ఈ హెచ్చింపునకు కారణమనియు ప్రభుత్వ సభ్యులు గత సంవత్సరమంతయు శాంతముగ నుండగా రాజకీయపరిస్థితులలో హఠాత్తు మార్పులు కారణమని చెప్పుటలోగల అసంగతత్వమును సూచించి సభ్యులు పకపక నవ్వనట్లు చేసిరి. తుదకు ఆమొత్తము మంజూరిచేయబడెనులేండి

యూరపియులజోడు కాపలసిపాయి

ఒకసందర్భములో ప్రతికూలపక్షీయుల ఆక్షేపణకు సమాధానమిచ్చుచు ప్రభుత్వసభ్యుడు క్రొత్త రాజ్యాంగముక్రింద రాష్ట్రీయ స్వాతంత్ర్యము వచ్చినప్పుడు ఆర్థిక బాధ్యతలు యిప్పటికంటె ఎక్కువగా నుండుననియు, వాటిని నిర్వహించుటకై ౧౦మంది ఆఫీసర్లు శిక్షణ చేయుచున్నారనియు, అందులో ఆయిదుగురు భారతీయులనియు చెప్పెను.

ఇట్లు పార్లమెంటరీ గ్రాంటు లామోదించబడిన తర్వాత గ్రిగ్గుగారు ఉప్పుపన్ను పునరుద్ధరించవలెననికోరుచు ప్రభుత్వమువారు వార్షికశతి కలుగుటపాఠ్యమగు తగ్గించువిషయమై చేయబడిన సూచన నామోదించిరిగాని ఉప్పుపన్ను రద్దును, పోస్టుకార్డుధర తగ్గింపును ఆమోదించజాలరనిరి. ప్రభుత్వమువారు ఒకప్పుడే సారిగ్గానుసభవారు చేసిన ముఖ్యసూచనలను లోగిరా. అంజిన్నాగారు ఇదివరలో చేసిన ఆక్షేపణకు సమాధానమిచ్చుచు గ్రిగ్గుగారు సైమనునివేదికలో ప్రభుత్వమువారు అసెంబ్లీవారి ౩౭ తీర్మానములను పూర్తిగాను, ౩౬ తీర్మానాలను కొంత భాగమును అమలు జరిపినట్లును, ౩౭ తీర్మానాలను మాత్రము ఆమోదించనట్లును గలదని ఎటువంటి తీర్మానాలామోదించబడెనో పట్టీని చదువసాగిరి. సభ్యులు "అప్రాముఖ్యం అంతా ఎందుకు? తమకు నేమువుండినకాలంలో ఎన్ని తీర్మానాలు అసెంబ్లీచేసినది, ప్రభుత్వము వాటిలో ఎన్నింటినామోదించినది ఆవిషయము చెప్పండి" అని గోలపెట్టిరి. గ్రిగ్గుగారు అనివేదిక తర్వాత కొన్ని ఉదాహరణల చేర్చి ప్రభుత్వమువారు తమనిరంకుశత్వమును పల్లగా చేసికొనవలంప్రతో అనేకసారులు అసెంబ్లీవారు తమఅధికారములపై దాడిపెట్టుమన్నను ఊరకుండిరని చెప్పగా ఒకసభ్యుడు "ఓహో! ఎంతమంచివారుమీరు" అని వెక్కిరించెను. ఇంగ్లాండులో కార్యనిర్వాహకశాఖయొక్క అధికారములును కాలక్రమమున స్వల్పముగ నిర్ణయమగుటచే, అక్కడి రాజ్యాంగమున క్రమముగా పనిచేయుచున్నదని, గ్రిగ్గుగారు అనగా, సర్ కావస్జీ జహాంగీరుగారు "కాదు, కాదు అక్కడ చెప్పినమాటవినని ప్రభుత్వము నూర్తరుపుచేయవచ్చునుగనుక" అనిరి. గ్రిగ్గుగారికనకు ఉపన్యసించుచు న్యాయశాఖ, రాజ్యాంగ, క్రమపద్ధతిశాఖ ఆర్థిక వ్యవహారములలో కార్యనిర్వాహకశాఖ యొక్కటియే అనుభవిన చెల్లవలెననిరి.

భూలాభాయిగారు గ్రిగ్గుగారికోరికను ప్రతిఘటించుచు "గతేంగాసాలలో ముఖ్యవిషయములలో దేనినిగూర్చిగాని ఈ సభవారొసంగిన అభిప్రాయములన్నియు ప్రభుత్వము చే నిరాకరింపబడుట ఏమనుకు? బడెటులో వాంట్లపై వద టచ్చేహక్కు లేదు. మిగతావాటిలో అసెంబ్లీవారు చేసిన కొద్దికోతలుకూడ ఆమోదించబడలేదు" అనిరి

జిన్నాగారు చాలా అసంతృప్తిని ప్రకటించుచు, "నేనీఅసెంబ్లీలో ౧౯౨౦నుండి ఉన్నాను. ఇన్నాళ్ళను ప్రభుత్వమువారితో వాదించుచు నేను పలివాదనుకూడా అయినాను" అనుచు ప్రభుత్వమువారు నిరాకరించిన అసెంబ్లీముఖ్యతీర్మానములను వరుసగా పేర్కొనిరి. తుదకు "ఉప్పుపన్నును పునరుద్ధరించవలెనని గవర్నరుజనరలుగారు గావించిన శిఫారసును నేనంగీకరింతునుగాని పోస్టుకార్డును అర్ధణా చేయవలెనను మాశిఫారసును గవర్నరుజనరలు అంగీకరించగలడా? లేదు. ఇదా శిఫారసు చేయబడిన బిల్లు. కావ్యదీనిని నిరాకరించుటకంటె పుని యే చేయగలను" అని ముగించిరి.

జహంగీరుగారు గ్రిగ్గుగారి ఉపన్యాసపద్ధతిని అందరును రాబోయ్యేరాజ్యాంగములో నే ఉండగలదని అతృప్తి చెందగలరనిరి.

తుదకు ఓట్లుదీసికొనగా ౬౭ మంది గ్రిగ్గుగారికోరికను నిరాకరించిరి ౪౧మందిమాత్రమే అంగీకరించిరి. అంతట గ్రిగ్గుగారు అధ్యక్షునినుండి శిఫారసు చేయబడినప్రకారము బిల్లు ఆపాదింపబడినట్లు సర్టిఫికేటు వ్రాసి ఇమ్మనగా, సభ్యులు "ఇదివరకే అధ్రాపిపెట్టినమాటయే" అని గొల్లున నవ్వుటతో సభవారు లేచిరి

బజారు ధరలు

దడువైరామనుగారు

(హైద్రాబాదు ఉస్మానుగంజు)

౨౦-౬-౧౩౪౮ ఫ.

			పల్ల 1కి రు అ ప.
బన్సీ గోధుమలు		,,	౧౪-౧౫
గోధుమలు జెలాల్య మొ॥		,,	౧౦౫-౧౨౫
బియ్యముదొడ్డువి క్రొ॥ మొ॥		,,	౧౨౫-౧౩౧
,, నాణకరాంలు క్రొత్తవి,			౧౩౫-౧౪౫
,, డిటో పాతవి		,,	౧౬-౧౭౫
,, కిచ్చిసాంబారులుకొత్తవి		,,	౧౪౫-౧౫
,, రామసాగిరాలుకొత్తవి		,,	౧౩౧-౧౩౫
,, డిటో	పా॥	,,	౧౪౧-౧౪౫
,, పిహోడీలు మొదలు		,,	౧౭-౨౭
, అమర్‌సర్ సన్నబియ్యం		,,	౩౫-౪౦
కందులు	పెద్దవి	,,	౯-౯౫
కందిపప్పు	పెద్దది	,,	౧౩-౧౩౧
పచ్చపెసలు		,,	౯-౯౧
పెసరపప్పు		,,	౧౪-౧౫
వల్లపెసలు		,,	౬౫-౭౧
మినుములు		,,	౭౫-౯
మినప పప్పు		,	౧౪౧-౧౪౫
ఉలవలు		,,	౬౫-౬౫
జొన్నలు		,,	౭౫-౯౫
శెరి సెనగలు		,,	౧౧౫-౧౨
సెనగలు	కొత్తవి	,,	౬౫-౬౫
పుప్పు		,	౧౧౫-౧౨
తప్పుడు		,,	౩౫-౪
పుట్టిగింజలు		,,	౬౧-౭౧
అలచందలు		,,	౭౫-౬
ఆముదాలు		,,	౩-౭౧
ఒటానాలు		,	౭౫-౬
తెల్లనువ్వులు		,,	౨౨-౨౩
బెల్లం		,,	౧౦౫-౧౧౪
ఎఱ్ఱ చక్కెర			౧౩-౧౩౫
తెల్ల చక్కెర	శేరంకి	,,	౧౨-౧౨౫
ముదరాసు చక్కెర	,,		
వేరుసెనగ	చిన్నవి	,,	౧౬౫-౧౭
పసుపు			౧౩౫-౧౪
మిరప కాయలు మొదలు			౧౭-౨౧
చింతపండు క్రొ॥ మొ॥			౧౭-౨౦౧
అల్లం	12 సేర్లకు మొదలు		౨-౨౧
నెయ్యి	40 సేర్లకు		౪౧౫-౪౨
వుల్లిగడ్డ	పల్లా 1కి		౪౫-౬౫
యెల్లిగడ్డ	,,		౧౫-౨౭
వేరుసెనగనూనె	12 సే॥		౩౫-౩౫౭
చింతపండు పాతది			౧౭-౧౭
కుసుములు			౭౫-౭౫౭
గడ్డ గన్నేలు			౧౩౫-౧౪
లంకలు			౭౫
లంకపప్పు			౧౦-౧౧
లంకపిండి			౧౧-౧౭
సవియాలు			
సోపు			

సుభాసుబోసుగారి విప్లవతత్త్వమునకు సాక్ష్యములని చూపెటునటు పేర్కొనిరి. సుభాసు మహామేధావియనియు చీలియున్నవారలను కలుపుటలో మహాప్రవీణుడనియు, అట్టివారికి స్వాతంత్ర్యమునొసగుట ఇష్టముండదు ప్రభుత్వమునకు మన్ని పెమ్ముటయే యనియు వ్యాఖ్యానించిరి.

ఆ పిదప ప్రకాశంగారు బోసుగారి ప్రాంతీయత గాక ౧౯౩౭లో వారిపై చర్య తీసికొనుటకు గలకారణములను స్పష్టముగ సభవారికి తెలుపనేగాని సభవారు ప్రభుత్వమువారిని విశ్వసింపజాలరని, శరత్ బోసుకూడా విప్లవముతో సంబంధముగలవాడని చాలకాలము నుండి ప్రభుత్వము, సుభాసు వారికా సంబంధము లేదని ప్రకటించుకొని వదలిరనియు, అందువల్ల బ్రిటిషు సామ్రాజ్యము కొంప మునిగిపోయెదనియు, సుభాసుబోసుగారి విషయము కూడ అంతేననియు వాదించిరి.

లాల్‌చంద నవల్‌రాయిగారు రహస్యంగా దొరికిన కృష్ణదాసుగారి ఒకలేఖనుండి బోసుగారికి యోగాంత్రపక్షముతో సంబంధముగలదని రుజువు దొరకినదనిరి. ఈపక్షము బెంగాలు, దక్షిణ హిందూస్థానము, పంజాబు, ఒర్యా—యావద్భారతదేశమందును వ్యాపించియున్నది. ఆ "అంతర్రాష్ట్రీయ అభియోగము"లో రుజువైనదనిరి.

భూలాభాయి దేశాయిగారు ఉపన్యసించుచు ఇందులో మూడువిషయములు గమనించవలసినవనిరి. తప్పున్నదనితోచినచో న్యాయస్థానములలో చర్య తీసికొనవలెననిరి. అప్పుడు సాక్ష్యమిచ్చు ప్రభుత్వోద్యోగుల ప్రాణములకు భయముండునేమో ప్రభుత్వవాదమున సబబు కాదు. బోసువంటి గొప్పవారిని దేశసేవ చేయనీయక నిర్బంధించుట వారికిని బాధవంటిదేనని రెండవయంశము. బోసుగారి ఉద్దేశ్యములు ఈవిషయములో ప్రభుత్వసభ్యులు సాక్ష్యముగా చదివి వినిపించిన విషయములలో అన్నియు దురభిప్రాయములకుతావొసంగుననియు, చెప్పినదంతయు నిజమని అంగీకరించినను, ఏదేశములోగాని వీరుల చరిత్ర అంతేగదా—యనిరి. ప్రభుత్వసభ్యులు చూపిన సాక్ష్యములో ఒక్క కృష్ణదాసు లేఖతప్ప తక్కినదేదియు న్యాయస్థానములలో అంగీకరించబడజాలదనియు, అంతమాత్రాన ఒకనిని నిర్బంధించియుంచుట న్యాయము కాదనియు దేశాయిగారు చెప్పిరి. నేటి జనసామాన్యములో ప్రబోధమునేదో చెప్ప ప్రభుత్వమువారు ఆదేశోద్యమముతో వారలో ప్రబోధముకలిగించు ప్రతిఉద్యమమును విద్రోహమని సూచించుచున్నందుకు చింతించిరి.

సర్ ఏ. ఎచ్. ఘజ్నవిగారు బెంగాలులో పరిస్థితులు బాగుపడగానే బోసుగారు స్వతంత్రులుగా మాతృదేశము చేరుకొందురుగాక అని ఆశీర్వదించిరి.

జేమ్సుగారు బోసుగారిని విప్లవకారులక్రిందనే లెక్కకట్టిరి.

బోసుగారి విధానము

హోంమెంబరగు క్రెయికుగారు అంత్యనమ్మకముగా ఇప్పటికిని ఇందులో ఇప్పుడుండు ప్రభుత్వమును తీసివేసి స్వరాజ్యము స్థాపించుటకై బోసుగారు చేసికొనియుండిన ప్రణాళికను స్పష్టపరచిరి. ౧౯౩౦లో బోసుగారు సామ్యవాదిసంఘమును స్థాపించిరనియు, గతడిసెంబరులో బొంబాయిలో చేయబడిన కొన్ని సోదాలలో బోసుగారు వ్రాసిన ఒకలేఖ చిక్కినదనియు, ఆలేఖలో బోసుగారు కాంగ్రెసు కష్టాలు, కటారులు ఆని యుద్ధము వచ్చినప్పుడు చింతించిరనియు చెప్పి, మరియు ఆలేఖలో దేశీయులు గొప్పయుద్ధము చేయుచు విరామములేక పోరవలెననియు, పన్నులు వసూలు చేయకుండను న్యాయస్థానములు పనిచేయకుండను అటంకములు పెట్టవలెననియు, కాంగ్రెసు సోషలిస్టుల తీవ్రవాదులచే నడిపించవలెననియు ఆలేఖలో బోసుగారు సూచించిరట. కాంగ్రెసు ఉద్యమము అహింసాత్మకమైనదైనప్పటికి పూర్వీకుల బోలికపోక హింసాత్మకమును బోసుగారు విచారము తెలిపిరి.

ఆర్థికబిల్లుపై చర్చ; ప్రభుత్వ పరాజయము

[౧౭వ పేజీ తరువాయి]

ఈసామ్యవాదిసంఘమే తర్వాత హిందూస్థాన్ సోషలిస్టు రిపబ్లికన్ ఆర్మీ"గా మారెను. బోసుగారు వియన్నాలో నున్నప్పుడు బోసుగారు స్వయముగ వ్రాసిన ఒక పుస్తకములో బ్రిటిషు కంపెనీ పత్రమును అధికారులు నిషేధించిరనియు, కేవలము పోలీసులపయిరికను జేసియా న్యాయమునకు వరకముకొనలేరనియు, ప్రభుత్వమువారి కష్టకాలములో ధనము సేన దొరకనంత చేయబడినప్పుడుగాని జాతీయోద్యమము గెలుపొందజాలదనియు ఆలేఖలోనుండెనట. దీనికర్థము తెల్లదొరలున్నవాటిని తెంపివేయుటయే గదా యని క్రెయికుగారు అనుమానించిరి.

అంతట చర్చచాలించవలెనవని పలువురు కేకలువేయగా ఓట్లు గైకొనబడెను. ౬౫ మంది అనుకూలముగను, ౫౮ మంది ప్రతికూలముగను ఓట్లనిచ్చిరి. అందుచే చర్చచాలించి అసలు ప్రతిపాదనపై ఓట్లు గైకొనబడెను. ౬౫మంది అనుకూలముగను, ౫౯ మంది ప్రతికూలముగను ఓట్లిచ్చుటచే ప్రభుత్వము ఓడెను. స్వతంత్ర పక్షీయులలో కొందరు తటస్థులుగ నుండిరి.

అసెంబ్లీ ౨౭ మార్చి మంగళవారమునాడు సమావేశమైనప్పుడు ప్రశ్నలసమయమునకు ౧౯ ప్రశ్నలుమాత్రమే యుండెను. అవియు పలువు ఇంక సూచన భవిష్యత్తున ఒత్తిడియుండదని సూచించబడెను.

ఒకప్రశ్నకు క్రెయిక్ గారు ప్రభుత్వోద్యోగులు ప్రభుత్వమువారి ఖర్చుతో ప్రయాణము చేయవలసివచ్చినప్పుడు బ్రిటిషుసామ్రాజ్యపు ఓడలలోనే ప్రయాణము చేయుట అవసరమని శిఫారసు చేయుచు ౧౬ మార్చి ౧౯౩౪ నాడు తాము అందరికిని పంపినలేఖను సభవారికి చదివివినిపించిరి.

అంతట అధ్యక్షులవారు ఒకఅడ్జర్నమెంటు ప్రతిపాదనకు నోటీసువచ్చియున్నట్లు తెలిపిరి. సర్ ఆటోనిమియార్ అనేవారు రాయున్న ఫెడరేషను సంబంధించిన ఆర్థికవిషయములను పరిశీలనచేసి ఒకనివేదికను తయారుచేసిరి. దానిపై అసెంబ్లీవారి అభిప్రాయము తెల్పుటకు ప్రభుత్వమువారు అవకాశమీయునందుకై ఈఅడ్జర్నమెంటు ఉద్దేశించబడెను. సర్ యాకూబ్ సర్కారుగారు అప్రతిపాదనను రాసిపుంటలో అనేకక్షేపణలను చెప్పిరి. ఆనివేదిక ఇండియామంత్రిగారికి ఏప్రిలుఆఖరులోగాని చేరదనియు, అందుచే దానివిషయమై నిర్ణయము మరల సిమ్లాలో అసెంబ్లీవారు సమావేశమగుటకుముందే చేసికొనబడును కాన, అసెంబ్లీవారు అభిప్రాయము తీసికొనవలెనినచో ప్రత్యేకసమావేశము పెట్టవలెనని వచ్చుననియు చెప్పిరి. అయినను, ఆనివేదిక నాలోచించి ఈ తీరువులను నిర్ణయించకముందే అసెంబ్లీవారికి తమఅభిప్రాయము తెలుపవలెనను అవకాశము లేకపోదని తాను, ఇండియామంత్రి కమీషనరుకు తెలపగలనని సర్కారుగారుచెప్పగా. సత్యమూర్తిగారు పరవాలేదనుకొని అడ్జర్నమెంటు నోటీసును వాపసు గైకొనిరి.

నమూనాప్యాకెట్ల ఛార్జితగ్గింపు

ఆర్థికబిల్లుపై చర్చ మరల ఎత్తుకొనబడెను. జేమ్సుగారు ౨౪ తులాలకుమించని బరువుగల నమూనాప్యాకెట్లకు ఛార్జి అర్ధణా యున్నది. అంతకుమించి ౫ తులాలకుమించని బరువుగల నమూనాప్యాకెట్లకు ౯ పయిసలు ఛార్జి ఏర్పాటు కోరెను. జేమ్సుగారు కొంతవరకుతగ్గించి టపా శాఖావారి ౫౦ లక్షల మిగులుదలను కోరెను. ఇంతకు తగ్గింపుకోరుట న్యాయముకాదనిరి. జిన్నాగారు, అయితే కొంతవరకుతగ్గింపును అంగీకరించుటకు అనియుండగా. ఏమియు మాటనియాజాలనని జేమ్సుగారనిరి. మరికొందరు మాటలాడిన తర్వాత క్రాంతిసామయాన్ గారు జవాబిచ్చిరి. ఓట్లుతీసికొనగా జేమ్సు సవరణ... ఇండిపెండెంటు పార్టీవారు తటస్థులైయుండిరి. ౫౬ గురు ప్రతికూలముగను, ౫౦ మంది అనుకూలముగను ఓటిచ్చిరి. ఇట్లుప్రభుత్వమువారుగెలిచిరి.

వార్తాపత్రికలకు టపాల్ ఛార్జీతగ్గింపు

ఈవిషయమై యస్. కె. పల్లివాల్ గారు ప్రతిపాదనదెచ్చిరి. ఇప్పుడున్నట్లు ౨ తులాలవరకేగాక ౧౦ తులాలవరకును వార్తాపత్రికలకు మూడు పయిసల టిక్కెట్టు చాలునని ఏర్పాటుచేయగోరిరి. ప్రభుత్వసభ్యులు దీని నెదిరించిరి. కాని ఓట్లలో ౬౪ మంది అనుకూలముగను, ౪౧ మంది ప్రతికూలముగను నీయగా ఆసూచన నెగ్గెను.

తర్వాత మరికొన్ని చిన్నసవరణలు ప్రతిపాదించబడి సభవారిచే ఆమోదించబడెను.

భోజనానంతరం సభవారు మరలకూడి ఆదాయపుపన్ను, సూపర్ టాక్సులపై ఆర్థికదుస్థితికాలములో విధించబడియున్న సర్ ఛార్జీ తీసివేయగోరిరిగాని సభవారు సమ్మతించలేదు.

ప్రభుత్వమువారు ఈసారి బడ్జెటులో సర్ ఛార్జిని పూర్తిగా తీసివేయకపోయినను తగ్గించియున్నారు. ఈతగ్గింపు చెయవలదని బెనర్జీగారు సూచించి ప్రభుత్వమునకు తోడ్పడుటకై సదవసూచన చేసెనిమనిరి. గ్రిగ్గుగారు అతోట్టుకు కృతజ్ఞత చెప్పుచు ప్రభుత్వమువారు నిర్ణయించుకొన్న ఏర్పాటే తమకు మంచిదనిరి. సభవారు ప్రతిపాదనను త్రోసివేసిరి. మరల పండిత నీలకంఠదాసుగారు ఆదాయపుపన్ను సూపర్ టాక్సు తగ్గించరాదను సూచనతో కలిపి ప్రతిపాదించిరి. అదియు ఓడెను.

అధ్యక్షుడు ఆర్థికబిల్లు మూడవరీడింగును జరుపవలసినదని కోరిరి. గ్రిగ్గుగారు ఇప్పుడది ప్రతిపాదించమనిరి. ఒక కాంగ్రెసుసభ్యుడు "ఎందుకు"అని అడుగగా, పరిస్థితులను ఆలోచించుకొనుటకు వ్యవధి కావలెననిరి.

అయిన ఖర్చులకు మంజూరి

తర్వాత ఇదివరకే ప్రారంభించబడియున్న పనులకు అవసరముగా కావలసిన ద్రవ్య సహాయమునకై మంజూరీలను ప్రభుత్వమువారు కోరిరి. సింధు ఒరిస్సా రాష్ట్రములు వేరుగా నుండుటచే అక్కడి ప్రభుత్వభవనముల నిర్మాణమునకై రూ ౭౫లక్షలు కోరబడెను. ఇది చాలవని బి. దాసుగారు ఆక్షేపించిరి. యం. యస్. అనీగారు అంతకంటే ఎక్కువ ఖర్చుపెట్టి రాజభవనములను నిర్మించుట అనవసరవ్యయమని ప్రజ లాక్షేపించుదురనిరి. ఓట్లు గైకొనగా మంజూరి ఆమోదించబడెను. ఢిల్లీ రాజభవనమునకు రూ ౧౯ లక్షలు మార్చుటకు గ్రిగ్గుగారు సభవారి అనుమతి కోరిరి. సత్యమూర్తిగారు దానికంతమాత్రము అంగీకరించజాలననుచు ఆమొత్తమును ౧౯౩౫-౩౬లో రాష్ట్రీయ స్వాతంత్ర్యమువల్ల కలుగు రాష్ట్రనష్టములను భర్తీ చేయుటకై గ్రిగ్గుగారు తలచియున్నారా? ఐదు మూడేండ్లతర్వాత రాష్ట్రముల ఆదాయములలో లోటువచ్చునో మిగులువచ్చునో మీరేమి ఊహించగలరు—అని ఆక్షేపించిరి. డాక్టరు దేవర్షిగారు ఎట్లైనను ముందు జాగ్రత్తపడుట మంచిదేననిరి. జహాంగీరుగారు ఈమొత్తమును ఆర్థికదుస్థితి కాలములో అధికముగా వేయబడిన పన్నులనుండి తీసికొనబడగదనిరి. ఒకసంవత్సరంవరకు మాత్రము అట్టి సహాయమును చేయుట అవసరమని గ్రిగ్గుగారు చెప్పిరి. మంజూరి లభించెను. తర్వాత గ్రిగ్గుగారు బెలూచిస్థానములో క్వెట్టా భూకంపమువల్ల నష్టమునకై ౪౦ లక్షల ౬౭ వేల రూపాయలకు మంజూరి కోరిరి. ఖర్చు చేసినతర్వాత మంజూరి అడుగుటఏమి? గుడిసెలునిర్మించుటకై గుడారములు. ఆగత్యమైన యూరపియనులను స్వదేశమునకు పంపివేయుటకు అక్కడ ఇంతఖర్చు ఏల కావలెను?—అనుచు ఈమొత్తము సామాన్యముగా [illegible] అడిగిరి. గాడ్గిల్ గారు మాట్లాడిన తర్వాత సభ చాలించబడెను.

సభవారి సూచనలను వైస్రాయి త్రోసివేయుట

మార్చి ౨౨వ తేదీనాడు సభ మరల సమావేశమైనప్పుడు ప్రశ్నలులేకుండెను. సివిల్ ప్రొసీజరుకోడును సవరించు క్రొత్తబిల్లును చర్చకై సెలెక్టుకమిటీవారు దాఖలుచేసిన నివేదికను క్రెయికుగారు సభవారికర్పించిరి. అంతట గవర్నరు జనరలు ఆర్థికబిల్లులో సభవారు సూచించిన విషయములలో, పోస్టుకార్డు విషయములోను చెప్పిన సూచనలను ప్రభుత్వము మన్నించజాలదనియు, కొట్టివేసిన ఆర్థికబిల్లును అసలుదానిని ఉన్నది ఉన్నట్లు ఆమోదించవలెననియు, సభవారికి సిఫారసు చేసినట్లు అధ్యక్షుడు చెప్పిరి. గ్రిగ్గుగారు ఈశిఫారసుకు అనుకూలముగ సవరణలను ప్రతిపాదించుటకు కాలనిర్ణయముకోరుచు, ప్రభుత్వ కార్యనిర్వాహకవర్గ సభ్యుల జీతములలోను, దేశసంరక్షణశాఖ కోరిన ద్రవ్యములోను (సైనికద్రవ్యములో) సభవారు చేసిన తగ్గింపులను గవర్నరుజనరలుగారు రద్దుచేసినట్లు తెలిపిరి.

దేశాయిగారు జిన్నాగారితో సంప్రదించి వెంటనే చేయబడిన ఖర్చులకై కోరబడిన మంజూరీలనుగూర్చిన చర్చ ముగిసినతర్వాత గ్రిగ్గుగారు తమసవరణలను ప్రతిపాదించవచ్చుననిరి.

క్వెట్టా క్రిందటిరోజు సాయంకాలము వదలిననాటినుంచి చర్చ ప్రారంభమయ్యెను. బెలూచిస్థానములో క్వెట్టా నిర్మాణమునకైన ఖర్చులను మంజూరు చేసేదిలేదని సభ్యులు తెల్పిన ఆక్షేపణలకు మెట్కాఫుగారు సమాధానమిచ్చిరి. సభవారి మంజూరీకై వేచియుండిన కొన్నాళ్లు మంది తలదాచుకొనుటకు చోటులేక, ఎక్కడికి పోలేక మరణించియుండెడివారనియు, అది మంచిదికాదనియు, గుడిసెలు మున్నగుసౌకర్యములు సాధ్యమైనంత తక్కువ ఖర్చుతో ఏర్పాటు చేయబడెననియు చెప్పిరి. ఎన్ని గుడిసెలు వేయించినారని సభలోనుండి ఒకరడుగగా, అది తనకు తెలియదని మెట్కాఫుగారు చెప్పుచు, మంచి వేశ్యగల పనివాండ్రు చిక్కనందున ఖర్చు హెచ్చినది నిజమేనని ఒప్పుకొనిరి. కాని పూడికలుతీసి ౧౬౩౨ దుకాణములను బైటికిదెచ్చుటయు, రూ ౫౨లక్షలరూపాయలఆస్తిని కనుగొని అసలుదారులకిచ్చుటయు, ౨౦౦౦ శవములను కాల్చివేయుటయు సామాన్యము కాదనిరి. హాజీఅబ్దుల్లాహారూన్ గారు సామానులకై లేనిపోనివ్యయము చేయబడియున్నదనిరి. డాక్టర్ ఖాన్‌సాహెబుగారు అదంతయు ౪౦ క్రొత్తలపకయిచ్చు పద్ధతిలో లోపమనిరి. ప్రభుత్వమువారి సమాధానము ఎవరికిని నచ్చలేదు. ఎన్నిగుడిసెలో అడిగినదానికి జవాబులేకపోయెను. ఇది కాజ్మీగారికి అతృప్తికలిగించినది. తుదకు ౬౪మంది ప్రభుత్వముకోరినమంజూరినిరాకరించిరి. ౪౭మందిమాత్రమే ఆమోదించిరి.

గ్రిగ్గుగారికి ఊపిరి తిరుగకపోవుట

ప్రజారోగ్యమునకై రూ.౨,౦౦౦౦౦ల మంజూరి కోరబడినప్పుడు గోవిందవల్లభపంతుగారు, అది క్రొత్తగా కోరబడిన ఖర్చనియు, అట్టిఖర్చులను ముందుగా ఆర్థిక స్థాయి సంఘములో కోరక్కుండా నేరుగా అసెంబ్లీలో పెట్టుట యిదివరలో ఆమోదించబడి ఆడిటరు జనరలుచేతగూడ అంగీకరించబడినపద్ధతికి విరుద్ధమనియు, ముందుగా ఇష్టమువచ్చినట్లు ఖర్చుచేసి, తర్వాత మంజూరి కోరుపద్ధతి అన్యాయముగానున్నదనియు చెప్పిరి. గ్రిగ్గుగారు సమాధానమేమియు చెప్పలేక తనకు సమాధానమునకు అవకాశమీయక మాటిమాటికి ఇట్టి ఆక్షేపణ చెప్పుట సబబుకాదనిరి. తుదకు ఇకమీదట సిద్ధముగానున్న సప్లిమెంటరీ మొత్తాలను [ప్రారంభించినపనులకు అవసరముగా కావలసినఖర్చులను] ఆర్థిక స్థాయిసంఘములో ముందుగా ప్రవేశపెట్టినతర్వాతనే అసెంబ్లీలో పెట్టెదమని మాటయిచ్చిరి. పంతుగారు ఆక్షేపణ వదలుకొనిరి.

తరువాత ఆ రీతిగనే చిన్నచిన్నఖర్చులమొత్తములు ఆమోదించబడినవి. ఒకసందర్భములో రాజకీయఖైదీలకు [illegible] ఖర్చులకై మంజూరు చేయబడలేదనియు, [illegible]

౨౯ వ పేజీ చూడుడు

యశోవిమానం

"విశ్వామిత్రుడు"

మొన్న జరిగిన ఉత్సవం మనవిచేస్తాను. ఇకనుంచి జరిగిన సంగతి ఆ సభలో ఈ పొరపాటు జరిగింది. అందుచేత యాతవను మనవిచేసుకుంటున్నాను.

యశోవిమానంలో కూర్చొని వారందరూ తమతమ అభిప్రాయాలను చెప్పుకుంటూ ఉండగా ఈ యశోవిమానం ఇంక రెండు నిమిషాలలో కదులుతుందనగా జనసమ్మర్దము విశేషంగా వుండింది. ఆ సమ్మర్దములోనుంచి ఒక బక్కపలచని వ్యక్తి కొంచెము గూనివీపుతో పక్కచూపులు చూస్తూ తొందరపడ్డ మనిషిలాగా ముందుకు కాళ్ళు వేస్తూ వచ్చి ఆ నేతాలకంటే జనాన్ని వాడీగా తోసుకుంటూ ఏదో విధంగా యశోవిమానం కనిపించాడు. ఈ వ్యక్తి పట్టణంలో పెద్దపేరుగల విమానంచుట్టూ జనులచుట్టూ పారాడుతూ వుండడం చూచాను గాని ఈ యశోవిమానానికి అర్హుడౌతాడా? అనుకోని వుంటిని.

ఈ నూతనవ్యక్తి ౫ అడుగుల ౨ అంగుళాలుంటాడు నలుపురంగులో పక్కాగంగు [Fast color] దొంగవన్నె ఎప్పటికీ పోవకుండా వుంటాయి చెప్పి ఓపక కోటు. ఆకోటు రెండు జేబీలలో చేతులు మార్చాడు. ఉరామంగు పండ్లతో తూకం ౧౦౦ పౌండ్లు లోపలనే వుంటుంది.

ఈయన యశోవిమానం కండక్టరును మూడింతో "నమస్కారమండీ" అని కరపంకరనమస్కారం విసరేశాడు.

"నమస్కారం బాబూ తామూ ఏశోమత లలుతో వచ్చిమట్టుండి?" అన్నాడు కండక్టరు.

"మతలబులేమీ గిలలులేదు నాకు కూడా కాస్త చోటు ఇయ్యిస్తే సేవచేసుకుంటాను" అన్నాడు ఆ వ్యక్తి.

"ఏంటీ! తాముకూడా దయచేస్తున్నారా బాబూ! తాము ఈ యీ చోటులో కాలిలో ఎక్కవలసిన వారలు లేకవలసిన అర్హతలు వన్నెలతో యీనావాడు—ఆ పేరుకతన్నాను కూచిన్నవ్వవాళ్ళం—ఆ అయన—ఆక్రమప్పుడు కన్ను పొట్టాయన—గాలిక పొయ్యేవిధముగా ఆయన—వీళ్ళంతా మా విమానంలో సీటుకోసం వచ్చి ఆశ్చర్యంతా తాము మా సేవలుం బాగా మరియిప్పటికే ఓవర్‌లోడ్ అయింది మైగాలు మరేదైనా మంచి అర్హత వుండాలి గా." అని చకోటిగా చిన్న లెక్చరే యిచ్చాడు కండక్టరు.

"బ్లాక్ మార్కెట్ పాంచ్ వాక్" లాంటి యీ బ్లెకవ్యక్తి యీలాంటి కండక్టర్లకు చెప్పవచ్చా! పంటబిడ్డనను కాతనునా మానిపించలేదు. ఏమిటిన్ని జంకకుండా జేబులోనుంచి ఒక పెద్ద కట్ట తెచ్చిపెట్టుకుని నవ్వు అన్నాని మెరిసేయ గుణిన కండ్లద్వారా ప్రకటిస్తూ కొటేటంటూ అంతేకాని కండక్టరు యిలా చెప్పకొనసాగాడు.

"ఏమండీ! నాక్కావలసినంత చెయితోనూ చేసినా నిజానికి నిజాన్ని చెలమిచ్చు మనవిచేసుకోవలసివచ్చింది. నేను యాపట్నంలో మా దుకాణాలు కూడా కొలకిల ఉన్నాయి. అప్పు దేశానికి మాకుకీ బాగానే ఉన్నది. మా పనిముట్లు వారిపట్ల యీ వ్యాపారపనుల్లో వ్యాపారం వ్యాపించిపోయింది. నేను ఎన్నిలక్షల రూపాయలకో చెప్పాలి. అది లెక్కకు చెప్పదానికి వీలుకాదు పన్నెండున్నర గంటలవరకు చెప్పేసరికి బాలాఖండంకూడా పడిపోయిందేమో. నిజాం కాలేజీలో ప్రాకృత గొప్పవైన గౌరవంజరిగింది. పేదవాళ్ళకు కూడా అంకితమైన తాము వినవచ్చును. ఏమి! అలాగే మీరు తమనాకొని చూస్తారు. తాము విన్నారా లేదా? కొత్త పత్రికలు సంపూర్ణంగా చెప్పారు. పండితులు చూసారు ఆంధ్రపత్రికల్లో వచ్చాయిగా"

"కృష్ణ, గోలకొండపత్రికలో ..."

"గోలకొండపత్రికయ్యా! నిన్నటి పూర్తి చెప్పవేమి! గోలకొండపత్రిక పక్షపాతంపత్రికండీ! మన మాట ఈ రాష్ట్రములో పడిపోయినపత్రిక. సరియైనది కాదు. ఆ కరణం గ్రంథకర్త ఒకరున్నారు మీరే చెప్పండి.

"పరేకాని మావిమానం ఎక్కడానికి యీ సేవవారికి" అన్నాడు కండక్టరు సరికదా.

ఏమున్నా ఏదో వదిలేసి నాకు చూపించు యీ ఎక్కడలేని ఆ మనిషి మళ్ళీ నవ్వు ఓ ప్రయత్నంతో మొగలుపెట్టి పాడు.

"అరే! ఆరోజుంగీ అడ్లు సెలవిస్తారు ఇంకా చెబుతానువినండి ఈ రాష్ట్రంలో పత్రికల ప్రతికూలతలు తప్ప ఇతరులకు గిరుపువారికే తెలియదుగాని వారి యశోగానంచేసి వ్యావహారిక భాషావాదం చిరస్థాయిగా స్థాపించే వారు మాకారా"

"అయితే సికింద్రాబాదులో అందరూమీకు ప్రతికూలంగాయున్నారట. బాబూ నిజమా" అన్నాడు కండక్టరు.

"నా సంగతిన్నారండి యీమాట. ఆ గోలకొండపత్రికలో ఏమైనా నాకు ప్రతికూలప్రచారం చేశారేమో! నేను భౌతికవిత్యాన్ని గురించి చెప్పిన ఉపన్యాసాలు విని అందరు దిగ్భ్రాంతులయ్యారు.

"ఇంతమాత్రము చాలదంటే" అన్నాడు మళ్లీ కండక్టరు.

"ఇంకా వినండి నేను పూర్తిచేయండి. ఏమన్నా కొందరపడతారు నేను ఉమర్ ఖయాం ను తర్జుమాచేశాను గొప్ప ఉపోద్ఘాతంవ్రాశాను కొన్నాళ్లు పత్రికలకు ప్రతీకంగా విలువైన వ్యాసాలు వ్రాస్తూవుండేవాణ్ణి"

ఇలా ఏకధోరణిలో ఈ ఉపన్యాసం యిస్తూ వుంటే ఆ మరుమచ్చల పెంకితనం మనిషి లోపలిమండి యిలా అన్నాడు

"చాల్ లేవయ్యా! నీదొకేఆర్భాటం అప్పటికింకా యీమాటటి వర్తనయ్యానీవు మావి పొర్లవుతుంటే నీడేమిడిదయ్యా గోల్లవేశంకట జరుగుజరుగూ విమానాన్ని పోనియ్"

ఈమాట వినేసరికి మనమానవవ్యక్తి కించిత్తుకూడ కోపం చేసుకోకుండా యథార్థవర్తకంగా నవ్వుతూ

"నమస్కారమండోయ్ తామిక్కడవనే వున్నారా! క్షమించాలి! క్షమించాలి! కేవలం తమరు కొలువులోపల"

"మళ్లీ ఏదియన్నా నీకిదెవిడా! కండక్టర్ ఈమనిషి నన్నెరివాడో? యీడ్చోయ్ వరపోటు యిరికి—"దయ్యా" అన్నాడు కొంకమని.

"వెళ్లావండీ ఇప్పటికే చాలా ఓవర్‌లోడ్ అయింది క్షమించాలి

"అయితేకండక్టరుగారూ! నన్ను ల్యాండ్‌ఫూల్ పరన్నైనా తీసుకొని అక్కడ వదిలేసిపొండి అదే

౧౦ వ పేజీ చూడుడు

పండ్లతో మోటరుకారు

నాపుట

ఇప్పటికి మనకందరికి ప్రొఫెసర్ వి. లక్ష్మీనారాయణగారియొక్క గారడీపని బాగుగా తెలిసియున్నదిను ప్రపంచపుపోటీపటకము నాంది చేయగా ఆదికారిపూర్వం సికింద్రాబాదులో ప్రదర్శనము చేయుచున్నవారు ... కొత్తగారు దశలో సమానమైనవాడో ఎవరును ఈరాష్ట్రములో లేరని ప్రకటించి పరవాలు సెలవు ఇచ్చిరి ఇవ్వవలసిన ఒకప్రదర్శనము చేసెయుండిరిగదా. మనల అందర్ని తెలియును ౧౨౮౫ గ మంగళవారమునాడు సాయంకాలము సికింద్రాబాదులో పిక్చరుపేలెస్ ప్రక్కనే విశాలమైన స్థలమునందు ఆర్భాటము చేయుటకు ఏర్పాటుచేయబడెను. అంతలోనే ఈ మోటరుకారు వచ్చింది. సైన్సుసాధనాలతో గౌరవప్రదముగా ప్రచురింపబడినది. ఇదంతయు మనకు స్పష్టముగా ... ప్రదర్శనలు చేయుటచే ప్రోటీవారు కేవలం ప్రకటించబడి యుండుటచే పోటీదారుల కీవ మనల జరిపినారు. ఆ దేశముల మూడు చక్రాల్ని కాని సమయమునందు అత్యంతభయంకరమైన కొలతలను సికింద్రాబాదునుండి వెళ్ళిపోయినవని చెప్పబడినది. కాని లక్ష్మీనారాయణగారు కరపత్రములలో చెప్పబడిన ప్రదర్శనము ఏమియు చేయకుండ ప్రజలందరికీ నిరుత్సాహకరమైన ఒక చిన్న ప్రకటన ... ఒక కోటుపు పండ్లతో నారికి గంటలు ౧౦-౨౦ మధ్యకాలలో పొడుగున్న రెండు మోటరు కారులను ఒకకే సారి ఆపిరి

ఒక్కప్పటి మరికొన్ని నాలుగు ఏండ్లుప్రదర్శన ప్రొఫెసర్ లక్ష్మీనారాయణగారు ... విజయవంతముగా ... తిరిగి ... ముఖ నిర్మించుకొన్నారు.

ప్రకటన

... గోలకొండపత్రికవారికి తెలియజేయునది ఏమనగా ... మిన్నియోర్పు నుండి ... ఇవ్వబడినది ... సంబంధములు ... పత్రికయొక్క ... ఇచ్చిన ... తెలియజేయుట ... వ్యాపారము ... మాయొక్క ఆఫీసుకు ... హెచ్చరికగా ... అందుకొనవలెను.

ఇట్లు

వెచ్చా ఆదినారాయణ

టింబర్ మర్చెంటు, కొత్త పేట, స్టేషన్ ఒల్లార్బాజార్, హైదరాబాదు రైల్వే.

యశోవిమానం

నవజ్యోతి లయవాయి

చాటుగా మాకిక్కి నగిగా ఫికి — "అన్నాడు మా తనస్నేక్తి

కండక్టర్ కొంచెము సంతోషపడ్డాడు చే క్ర హ్వాగతనిన కూజాపైన [illegible] చందిపక్తులతో కిం దక్కడ ఇం స్వదిమ కన్నుగీటి చేయియెత్తి వేసి "కాని, యేమొ ఎదతెగని" అనిఉద్దరంవచ్చే సం జ్ఞచేశాడు ఆంతలో ఆగాలింపాయ్యే కద్దను చిర్వానిమనిషి "పాపం అయన్ని యెంతెస తాయిస్తొరిందీ ఇక్కడేరావయ్యా నావద్దకి" అని అవిరపూర్వికంగా తల్లి తినచంటిపిల్లను దరించినరీతిగా తన పక్కలోనే సరిజి కూర్చోబెట్టుకున్నాడు, విమానం తిర్రి మాశాక్కై ఆకేస్నమలతో బయటన పైకి లేచింది

[నోటు—కాలాంతం లేచిపోయినా వి మానంలోయెక్కన యితరప్యాసెంజరులకింకా కొం చెముకాలము అవసరమని తోస్తే వారిప్యమం మునవిచేస్కుంటాను సెలవు]

నవీన దంతములు!
దంతవైద్యము!

మా వద్ద అమెరికా దంతములు నూతన పద్ధతుల మీకు సరసమైనధరకు తయారు చేయబడును. జీవితకాలమునకు గ్యారంటీ. పండ్లనొప్పులు, పుచ్చులు, నోటి దుర్గంధములు అద్భుతముగా నివారణచేయబడును.

డాక్టర్ ఆర్ ఎస్ దుర్గయ్య, దంతవైద్యులు దవాఖానా విక్టరుఅండుకో.
సుల్తాన్ బజారు, హైద్రాబాదు దక్కను

శ్రీ కృష్ణ భవన్ రెస్టారెంట్

శుభ్రమగు ఫలాహారములు, మంచిభోజనము, ప్రయాణీకులకు విశ్రాంతి సౌకర్యములు అన్నియు చౌకవెలలలో లభించగలవు. కేసరి సామానులు ఇచట అమ్మబడును.

కే యస్. కృష్ణయ్య, ప్రొప్రయిటర్
కింగ్ కోఠిరోడ్డు, హైద్రాబాద్ [దక్కన్.]

ఆ మెలన

స్వచ్ఛమైన ముఖవర్చస్సును రోజాపుష్పవికాసముతో

తుల తూగింను

నూర్ జహాన్ అందములో ప్రసిద్ధికెక్కిన మొగలాయి మహారాణి ఆమెను అందము, అలంకారము అనిన అసాధారణమైన ప్రీతి అందుచేత మంచిమంచి ప్రాచ్యప్రపంచపు సుగంధ ద్రవ్యములు తయారుచేయువారికి అధికముగ ప్రోత్సాహము లభించినది ఆమెకుగాను ప్రత్యేకముగ యెన్నియోరకముల సుగంధ ద్రవ్యములు నూతన సృష్టి చేయబడెను అవి ఆకాలమున ధనవంతులకుమాత్రమే లభ్యమై యుండినవి ఇప్పుడవి "ఆఫ్ఘన్" ప్రాడక్ట్సు టాయిలెట్రీస్ అనబడు సుగంధ ద్రవ్యములలో చేర్చబడి అందరికిని లభ్యము లగుచున్నవి ఇట్లు అందరికిని లభ్యము చేయబడుటచే వాటియొక్క గుణ మెంతమాత్రము తగ్గలేదు. వీటికి తులదూగునవి మరియేవియు లేవు

ఇప్పటికిని నీకు నూర్జహాను, ఇంకను మొగలాయి చక్రవర్తుల అంతఃపురమందుండిన అందగత్తెలవలెనే ముఖ వర్చస్సు ముఖ్యమగునేని, ఆఫ్ఘన్ స్నోను వరుసగా ప్రతిరోజును ఉపయోగించుము

ఇది స్వచ్ఛమైన విశోపయుక్తమైన టానిక్, అనగా చర్మమునకు వర్చస్సు నిచ్చునట్టిది ఇది చర్మమునకు మంచి పుష్టినిచ్చును, చర్మములోనుండు మరకినంతయు పోగొట్ట, ముఖ వర్చస్సుని ప్రకృతిశోభను కాపాడును

అన్ని స్టోర్లలోను దొరకును.

కెమిస్టుల వద్దను స్టోర్లలోను దొరకును	పటువ్వాలాస్ ఆఫ్ఘన్ స్నో	ఆసియా అంతటను అమ్మబడును.

ఇ. యస్. పటన్వాలా

౧౮–౨౦, అబ్దుల్ రహమాను వీధి, బొంబాయి ౩.
కార్ఖానా:—కన్నాటు రోడ్డు, బొంబాయి ౧౨.

న్యాయవాదులతరఫున

౧౩౪౬, ౧౩౪౭ ఫసలీలకొరకు శాసన సభాసభ్యుల ఎన్నికలు

గడచిన ఎన్నికలవధివి.తి ఆబాన్ నెల ౧౩౪౬ ఫ. అంతముతో ముగిసిపోవును రాబోవు రెండుసంవత్సరముల కొరకు ఇద్దరు న్యాయవాదుల ఎన్నిక జరుగుట అవసరమైయున్నది. ఇట్టి ఎన్నికలుకూడ ఆబాన్ నెల ౧౩౪౭ ఫ. ఆఖరునందు జరుగును ఈ ఎన్నికలకై క్రింద సంతకముచేసిన మేము

మౌల్వి అబ్దుల్లాపాషా, బి.ఏ.ఎల్ ఎల్.బి., హైకోర్టువకీలు
పండిత వేంకట రంగారెడ్డి, హైకోర్టు వకీలుగారలు

తగినవారలని విశ్వసించుచున్నాము. కావున తమ అమూల్యమగు అభిప్రాయముల నొసంగి వారల నెన్నుకొని తమ సోదరబృందముయొక్కయు, దేశముయొక్కయు సేవకై వారల కవకాశము కలిగించుటకై న్యాయవాదసోదరులందరిని ప్రార్థించుచున్నాము.

౧. దివాన్ బహదర్ ఎస్. అరవముదు అయ్యంగారు, ఎం బి.ఇ, బి.ఏ. బి ఎల్.
౨. మొహమ్మదు మైజుద్దీన్ అడ్వొకేట్
౩. గోపాలరావు బోరుగావుకర్ అడ్వొకేట్
౪. కాశీనాథరావు వైద్య, ఎం. ఏ, ఎల్. ఎల్ బి. అడ్వొకేట్
౫. అంబాదాసరావు అడ్వొకేట్
౬. మీర్ అహమద్ అలీఖాన్ అడ్వొకేట్
౭. రామచంద్రనాయక్, ఎం. ఏ., బ్యారిస్టర్ ఎట్ లా
౮. మొహమ్మద్ రఫీఉద్దీన్ జునేది అడ్వొకేట్
౯. మొహమ్మదు ఖలీలుజమాం సిద్దిఖీ బ్యారిస్టర్ అట్ లా
౧౦. మహమ్మూదుఅలీ చేలపూరి అడ్వొకేట్
౧౧. శ్రీపతిరావు, బి ఏ, ఎల్ఎల్.బి. అడ్వొకేట్
౧౨. సయ్యదు పఖరుదుల్ హసన్ రజ్వీ హైకోర్టువకీలు
౧౩. సయ్యదు సిరాజుల్ హసన్ తిరుమజీ హైకోర్టువకీలు
౧౪. ఎం. హనుమంతరావు, హైకోర్టువకీలు
౧౫. రామాచారి ,,
౧౬. ఎం. లక్ష్మీనరసయ్య ,,
౧౭. బాలాప్రసాద్ హైకోర్టువకీలు
౧౮. గణపతిరావు దేశపాండ్య ,,
౧౯. ఖాజీ మొహమ్మదు షయ్యాజుద్దీన్ ,,
౨౦. అబ్దుల్ ఖవీ ,,
౨౧. మనోహర్ ప్రసాద్ బి ఏ.ఎల్ ఎల్.బి.
౨౨. దామోదరరెడ్డి బ్యారిస్టర్ అట్ లా
౨౩. గోవిందరావునానల్ హైకోర్టువకీలు
౨౪. సయ్యదుఖమర్ హసన్, ఎం. ఏ., ఎల్ ఎల్.బి. హైకోర్టువకీలు
౨౫. మీరు అక్బరుఅలీఖాన్ బి ఏ. ఎల్ ఎల్ బి. బ్యారిస్టర్ అట్ లా
౨౬. బి. రామకృష్ణారావు బి. ఏ. ఎల్ ఎల్. బి. హైకోర్టువకీలు
౨౭. వినాయకరావు కొరట్కర్ బి. ఏ., బ్యారిస్టర్ అట్ లా
౨౮. జనార్దనరావు హైకోర్టువకీలు
౨౯. గోవిందరావు గంగాఖేడ్కరు, బి.ఏ ఎల్ ఎల్.బి. హైకోర్టువకీలు
౩౦. శ్రీనివాసరావుశర్మ బి. ఏ బ్యారిస్టరు అట్ లా
౩౧. ప్రతాపరెడ్డి, బి. ఏ., బి. ఎల్. హైకోర్టువకీలు
౩౨. ఎం. రామచంద్రరావు ,,
౩౩. మొహమ్మదువసీ ,,
౩౪. జహాంగీరుఅలీ బి.ఏ.ఎల్ ఎల్.బి. హైకోర్టువకీలు

కిర్లోస్కర్
ఉక్కు సామాను

అన్ని యిండ్లకు సరిపోవునట్లు

అనేక రకములుగా

నిర్మించబడినవి

మంచములు, కుర్చీలు, మేజాలు, సోఫాలు, బల్లలు, మూడు కాళ్ళ, నాలుగు కాళ్ళ పీటలు, ఉయ్యాలలు మొదలగునవి

వివరములకు వ్రాయండి:

కిర్లోస్కర్ బదర్సు, లిమిటెడు, కిర్లోస్కర్వాడి.

ఆంధ్రులకు

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA

HYDERABAD-DECCAN

The First Telugu Bi-Weekly in Andhra Desa and the only Telugu Newspaper for H E H The Nizam s Dominions

మనవి

Vol. 10. | Thursday 2—4—1936 | No 89

ఆర్థికబిల్లుపై చర్చ: ప్రభుత్వపరాజయము

అసెంబ్లీ ముచ్చటలు

ఇప్పుడు అసెంబ్లీ సమాచారములు రెండేండ్ల క్రిందటి అసెంబ్లీ సమాచారములకంటె విను టకు చాలా రుచికరముగానున్నవి. అసెంబ్లీలో కాంగ్రెసుపక్ష సభ్యులు చేరినప్పటినుండి ప్రభుత్వమువారికి "దినగండమునూరేండ్లాయుస్సు"గా నున్నది. అడుగడుగునకు ఈ కాంగ్రెసుపక్ష సభ్యులు ప్రభుత్వసభ్యులవారి చర్యలయందలి జాతీయవైరుధ్యమును పట్టపగలు చేయు ప్రశ్నలతోను, అప్రశ్నలకు సరియైన సమాధానములు రానప్పుడును, ప్రభుత్వచర్య దూషణీయమని నమ్మకముగా దోచినప్పుడును అడ్జర్నుమెంటు ప్రతిపాదనలతోను పీడించిపీడించి వదలుచున్నారు. మొదటమొదట మనలనేమిటి వీరు అడుగునది. అని మొండితనము బూని కాంగ్రెసు సభ్యులయెడ నిర్లక్ష్యముగ ప్రవర్తించుచుండిన ప్రభుత్వసభ్యులు, కాంగ్రెసువారి ఒత్తిడికి ఉపాధ్యాయుని దెబ్బలుతిన్న శిష్యునివలె దోవకువచ్చినట్లే కనపడుచున్నది. గతవారమునుండియు "ఆర్థికబిల్లు"పై చర్చ జరుగుచున్నది. ఈ బడ్జెటులో వాంకోట్లవరకు అసెంబ్లీకి వోటుచేయు అధికారములేదు. తక్కినదానికే అసెంబ్లీ నుండి మంజూరుకోరబడును మన కాంగ్రెసు సభ్యులు చేతచిక్కినంతవరకైనను దేనికి వదలవలెనని దేనికిని మంజూరు చేయుటలేదు ఇది వనలో పోస్టుకార్డుఖరీదుల తగ్గించు విషయమై చర్చమధ్యలో సభ ఆగినంతవరకు కథ చెప్పియుంటిమి

సుభాస్‌బోస్‌గారిపై నిర్బంధమేల?

మరలసభ సోమవారము 30వ మార్చినాడు సమావేశమయ్యెను నేడు ప్రశ్నల సమయములో ప్రాముఖ్యతవహించినది సుభాస్ చంద్రబోస్‌గారి విషయము సుభాస్‌గారు లక్నో కాంగ్రెసుకు రావలెనని చాల కుతూహలముతో నున్నారు కాని మొన్న మొన్ననే వారికి ప్రభుత్వమువారు తెలియజరచినారుగదా వారు ఇండియాకు వచ్చినచో వెంటనే నిర్బంధమునకు లోనగుదురు ఎందుకు వారియెడ ఇట్లు ప్రవర్తించవలెను అని కాంగ్రెసుపక్ష సభ్యుల కోసము సామి వెంకటాచలంగారు అప్రశ్నను లేవదీసిరి సర్ కాస్జీ జహాంగీరుగారును దత్‌గారును సత్యమూర్తిగారును మొదటిప్రశ్నకు అనుబంధముగా అనేక చిన్నప్రశ్నలడిగిరి హోంమెంబరగు గ్రెయికుగారు సమాధానమిచ్చుచు సుభాస్‌బోసుగారు ఈదేశమునకువచ్చి స్వతంత్రులైయున్నచో దేశమునకు గొప్పఉపద్రవము కలుగుననియు వారు శాసనోల్లంఘనోద్యమములో అరెస్టు చేయబడినవారు కారనియు వారిని అరెస్టు చేయుటకు కారణము వారికి విప్లవోద్యమముతో సంబంధము ఉన్నట్లు ప్రబలసాక్ష్యము ప్రభుత్వమునకు లభించియుండుటయేననియు చెప్పిరి సత్యమూర్తిగారు అసాక్ష్యమును సభవారి కెరుకపరచవలసినదని కోరగా ఈవిషయమై అడ్జర్నుమెంటు ప్రతిపాదనకు ఒకరు నోటీసిచ్చియున్నారనియు అసందర్భమైన వివరములు తెల్పబడునని యు చెప్పిరి అడ్జర్నుమెంటు ప్రతిపాదనకు ప్రభుత్వమువారు అటంకము పెట్టకపోయిరి అదులొగా గ్రెయికుగారు "పెట్టరు"అని జవాబిచ్చిరి

అప్రతిపాదనకు నోటీసిచ్చినది పండిత నీలకంఠదాసుగారు అప్రతిపాదనపై సాయంకాలము రెగంటలకు చర్చజరుగునట్లు అధ్యక్షులవారు ఏర్పాటుచేసిరి

వ్యాపారపు కంపెనీల శాసనము సవరణ

సర్. యన్. యన్. సర్కారుగారు వ్యాపారపుకంపెనీల శాసనమును సవరించు బిల్లును ప్రవేశపెట్టిరి. ఈబిల్లు యిప్పుడుండు శాసనములో భారతీయుల వ్యాపారమునకు నష్టము కలిగించు కొన్ని లక్షణములను తొలగించవలెనని వర్తకులు ఏకధారగా కోరుటచే, వర్తక ప్రతినిధులతో సంప్రదించి ప్రభుత్వమువారిచే చేయబడినట్టిది. ఇందులో సామాన్యమైన సందర్భములందెల్ల ఆంగ్లేయ శాసనము అనుసరించబడినది

కొందరు వ్యాపారముచేయుటకో ఒకకంపెనీ పేరు ప్రకటించి ప్రజలను మోసగించి డబ్బు వసూలుచేసికొనుటయు తర్వాత అట్టి కంపెనీయే నిజముగ లేకుండుటయు ఇటీవల అనుభవవేద్యము అట్టి దొంగకంపెనీలు పుట్టుటకే అవకాశమీయకుండ చేయుటకై ప్రస్తుతపుబిల్లులో ఏర్పాటుగలదు మరియు వాటాదారులకు కంపెనీయొక్క లెక్కలను ఇప్పటికంటె ఎక్కువగా చూపుచుండుటకును కంపెనీపనుల నిర్వాహములో వాటాదారుల ఇప్పటికంటె ఎక్కువగా పాలొనుటకును క్రొత్తబిల్లులో ఏర్పాట్లు సూచించబడినవి మేనేజింగు ఏజంట్ల పద్ధతి ఇప్పుడున్నప్రకారము అనేక నష్టములకు కారణభూతమగుచున్నది వారి కర్తవ్యముల గగోలు అధికముగా నుండుటచే [కరీంభాయి మిల్లుల దివాలా ఇందుకొక ఉదాహరణముగ చెప్పబడినది] ఆవిషయమై కొన్నినిబంధనలు ఈక్రొత్తబిల్లులో గలవు ఆంబుకోలను అనికాలముగలేనప్పుడు డబ్బు నిలవపెట్టుకొన్నవారందరునువచ్చి బ్యాంకుల ఎదుటనో బ్యాంకులు వెంటనే అడిగి డబ్బు తెచ్చి యియ్యజాలక దివాలా తీయవలసి వచ్చును అదే కొంతకాలవ్యవధి యొసగబడినచో అట్టిచిక్కులుండవు కనుకనిజమైన కష్టకాలములో అడిగిన డిపాజిట్లను వాపసుయియ్యవలసిన విధిలేకుండుటకు బిల్లులో ఒక ఏర్పాటు గలదు ఇట్లే ఇక ను అనేకములగు ఏర్పాట్లు గలవు

టిక్కెట్లులేని ప్రయాణికులయెడ చర్య

జాఫరుల్లాఖాన్‌గారు టిక్కెట్లులేని ప్రయాణికులయెడ జరిపవర్య తీసుకొనుటకు అధికారమొసగు (చిత్తు) శాసనమును ప్రవేశపెట్టిరి టిక్కెటులేకుండ ప్రయాణము చేయువాడు పట్టుకొనబడినపుడు అట్టిప్రయాణము చేయుటలో రైల్వేవారలను మోసపుచ్చు ఉద్దేశ్యము తనకులేదని రుజువుచేసికొనగల్గినక్షో మోసమునకుచే అట్టిప్రయాణికునిపై మోపబడుచున్నది తప్పనిసరి టిక్కెట్టు చార్జి చెల్లించుటయే గాక రెండునెలలకాల ఖైదున్ను రూ ౧౦౦ల వరకు జుల్మానాయు విధించుటకు ఈబిల్లు అధికారమొసగుచున్నది ఇదివరలో ఉపయోగించిన సింగిల్‌పాసునుగాని, సింగిల్‌టిక్కెట్టునుగాని ఉపయోగించినవానికిగూడ ఇట్టిశిక్షయే విధించవచ్చును. టికెట్టుఛార్జిని, అదనపుశిక్షఛార్జిని చెల్లించుటకు ప్రయాణికుడు నిరాకరించుచో, అందుకు తగిన అధికారముగల రైల్వే ఉద్యోగి ప్రయాణముతర్వాత డబ్బుచెల్లించు షరతుపై ముందుగా ప్రయాణము చేయుటకై ఇచ్చిన అనుమతి సూచించుపత్రము ప్రయాణికునివద్ద లేనిచో-అప్రయాణికునిజప్తి వేయవచ్చును రైల్వేవారికి చెల్లించవలసిన ఛార్జీ చెల్లించనివానిని అవసరమైనచో ... ఎట్టికష్టముగాని లేక మేజస్ట్రేటు ... కు వీలుకాదని రైల్వే ... ము ఉండుచో వారలు ... బంధమందుంచవచ్చును

శాంతసింగుగారికింకను అదిమనస్సులో రాజుచు నేయున్నది

అసెంబ్లీసభ్యులు అసెంబ్లీలోనిచ్చిన ఉపన్యాసములన్నిటిని పత్రికలలో ప్రకటించుకొను హక్కులేదని అధ్యక్షుడొసగిన రూలింగు శాంతసింగుగారిమనస్సులో ఇంకను ముల్లువలె బాధించుచున్నది ఏదోఒక అవకాశముచేసికొని అరూలింగుచే ఏర్పడిన వాక్స్వాతంత్ర్య నిర్బంధమును తొలగించుటకై ప్రభుత్వముపై ఒత్తిడికలిగించుటకు శాంతసింగుగారు యత్నించుచున్నారు. ఇదివరకు ఒకనాడు ప్రశ్నలసమయములో సింగుగారీవిషయమై సభ్యుల ఉపన్యాసములను పత్రికలలో ప్రకటించుటకు అధికారము ఉండునట్లు శాసనము చేయవలసినదిగ ప్రభుత్వమును సూచించుటయు ప్రభుత్వసభ్యులు సభ్యులు రాజద్రోహపూరితములైన ఉపన్యాసములిచ్చుచో అట్టివాటిని ప్రకటించుకొను హక్కునిచ్చుటకు ప్రభుత్వమువారు సమ్మతించరని జవాబిచ్చుటయు అందరికి తెలిసినవిషయమే ఇట్టిజవాబుకై ప్రభుత్వమువారు దూషణీయులని ప్రకటించుటకు శాంతసింగగారు నేడొక విశ్వాసరాహిత్య తీర్మానమును ప్రతిపాదించుటకు యత్నించిరి సర్ యన్ యన్ సర్కారుగారు అప్రతిపాదన కాక్షేపణచెలపుచు ప్రభుత్వమువారు సూచితమైనశాసనము ప్రతిపాదించవలసినదేగాని చెల్లదను మాటలేదనియు, ఏసభ్యుడైనను ప్రతిపాదించవచ్చుననియు పార్లమెంటువారు చేసినశాసనమునకు భంగముగు ఎట్టిశాసనమునుగాని చేయుటకు అసెంబ్లీవారికి అధికారములేదనియు నుడివిరి అధికారములేనికోట వేలుపెట్టుమనుట సక్రమముకాదని అధ్యక్షుడు శాంతసింగుగారి ప్రతిపాదనను నిరాకరించిరి.

ఆర్థికబిల్లుపై చర్చ

తర్వాత ఆర్థికబిల్లుపై చర్చ ప్రారంభమయ్యెను, పోస్టుకార్డు వెలతగ్గించవలెనను ప్రతిపాదన ఎత్తుకొనబడెను గోవిందవల్లభపంతు గారు ప్రతిపాదనను బలపరచుచు దానినంగీకరించుటచే కలుగునష్టమును బ్రాడ్‌కాస్టింగును, విమానములకును ఇచ్చినట్లే ద్రవ్యసహాయమిచ్చి భర్తీచేయవలెనని సూచించిరి. ఈ సూచనను సర్ కాస్జీజహాంగీరుగారు మెచ్చుకొని, జిన్నాగారును బలపరచుచు, రాబోయ్యేఎన్నికలలో ౧౦ వేలమంది అభ్యర్థులలో ఒక్కొక్కరు వేలకొలది టపాటిక్కెట్లకై చేయు వ్యయమువల్లను, ఇప్పుడుఎక్కడ టపాసంస్థలు నష్టముతో నిర్వహించబడుచున్నవో అవి బర్మా ఇండియానుండి చీలిపోవును గనుక నష్టానికి భయపడ నవసరములేదనిరి.

సభవారు ఫలాహారములకులేచిపోయివచ్చినపుడు అనంతశయనం అయ్యంగారు, ఆదాయము ఎక్కువకాగానే ఖర్చునుకూడ ఎక్కువచేయుట టపాయొక్క వృథావ్యయమును సూచించుచున్నదనిరి.

టపాల డైరెక్టరు జనరలుఅగు బేవూరు గారు జవాబిచ్చుచు బర్మావిడినను ౧౯౩౪-౩౫లోగా టపాశాఖవారికేమి ఆదాయలాభము లేదనిరి ఇట్లు జిన్నాగారి ఆక్షేపణ త్రోసివేయబడెను అనంతశయనం అయ్యంగారి ఆక్షేపణను త్రోసివేయుచు టపాఖానాలలో పని యెక్కువగానున్నదనియు అంతపనికి యింత తక్కువమంది ఉద్యోగులు మరేదేశమందుగాని లేరనియు అంకెలతో నిరూపించిరి కార్డువెల తగ్గించినచో ఎక్కువమంది కార్డుల నుపయోగించుటచే లాభమువచ్చునను సూచనను ఖండించుచు ఇదివరకే లెక్కవేసి చూడగా నియు కార్డుఅణాను తగ్గించినను ౪౭౦ లక్షల కార్డులకంటెఎక్కువ ఖర్చు కావునగావ రూ ౫౦ లక్షలు నష్టము యింకను ఉండుననియు చెప్పిరి

చర్చయంతయు ముగిసినతర్వాత కార్డువెల అరణాను రిపెకార్డువెల ఒకఅణాను తగ్గించవలెనను సూచన ఆమోదించబడెను

సుభాసుగారిపై ప్రభుత్వావమానము

అంతలో నాలుగుగంటలయ్యెను పండిత నీలకంఠదాసుగారు తమ అడ్జర్నుమెంటు ప్రతిపాదనను తెచ్చిరి సుభాసుబోసుగారు పండిత జవహర్లాలుగారి అధ్యక్షతన కాంగ్రెసుకార్యదర్శిగనుండుచో దేశప్రజలకు ప్రభుత్వమునకును వంచిదనిరి

హోంసెక్రెటరీయగు హ్యాలెటుగారు సమాధానమిచ్చుచు దీర్ఘోపన్యాసమునొనరించిరి సుభాస్‌బోసు ఐ సీ ఎస్ హోదాను నిరసించి సహాయనిరాకరణోద్యమములో చేరి అందు తీవ్రవాదియగా విప్లవోద్యమములో చేరిన వారిదరిచేరెను తీవ్రమార్గవాదియైన చరిత్రను విపులముగా చెప్పిరి బోస్‌గారితత్వమేవిప్లవమునుతేనవచ్చునని నిరూపించుటకు సాక్ష్యముచూపిరి బోస్‌గారికి అతత్వమింకను పోలేదు కావున వారిని దేశములోనికి రానీయ వీలులేదనిరి

౧౯౩౦-౩౧ సంవత్సరము లాహోరు కాంగ్రెసులో ప్రభుత్వమునకు పోటీగా ఇంకొక ప్రభుత్వమును స్థాపించవలెననియు రైతులను యువకులను అందుకు తయారుచేయవలయుననియు సూచించుటయు విప్లవోద్యమములో సాశపక్షము ... త్రీపక్షము చిట్టగాంగుకు ... మ్మి ... కారణమైయుండ దానికి ... ఆఫ్ ... మండుట ...

.రా వే జీ ...

Printed and Published by G Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad. Editor K Balakrishna Reddy